
ఆంధ్రజ్యోతి

20 పేజీలు

మెదక్

ఆదివారం 13 ఆగస్టు 2017





సండే స్పెషల్ sunday special

ఊరంతా ఎలమందలే!

- 'వాడి'లో జీవనోపాధిగా గొర్రెల పెంపకం
- వందకు పైగా గొర్రెల మందలు
- గ్రామం చుట్టూ కాపర్లే
- మెజార్టీ కుటుంబాల ఉపాధిగా ఇదే
- 150 కుటుంబాల్లో ప్రతి ఇంటా గొర్రెలే

5

"ఆ ఊరంతా గొర్రెల మందలే.. ప్రతి ఇంటి ముందు వందల్లో గొర్రెలు.. తరాలుగా వాడి గ్రామ కుర్మల కులస్తులు గొర్రెల పెంపకాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకొని జీవనోపాధి పొందుతున్నారు. తాతల కాలం నుంచే ఈ గ్రామంలో అధిక శాతం కుర్మలు దీనినే ఉపాధిగా మార్చుకున్నారు. గ్రామ శివారులో ఎటు వైపు చూసినా గొర్రెల మందలే దర్శనమిస్తాయి. హవేళీఘణపూర్ మండలం వాడి గ్రామంలో అత్యధిక కుటుంబాలు వీరే. గ్రామంలో 1200 జనాభా ఉంటే అందులో 800 మంది కుర్మలే. 150 కుటుంబాలున్న ప్రతి ఇంటా గొర్రెలను పెంచుతున్నారు. వాటి పోషణ కోసమే శ్రమిస్తుంటారు. దీంతో అటవీ ప్రాంతంలోనే వీరి జీవనం సాగిస్తుండడంతో చదువు లేక నిరక్షరాసులుగానే మిగిలిపోయారు."



కోడళ్లు, మనుమళ్లతో నర్సమ్మ

అంతా కలిసి మెలిసి!

- 16 మంది ఒకే చోట ఉమ్మడిగా నివసిస్తున్న కుటుంబం
- అత్తను కోడళ్లు అమ్మా.. అని వదినలను మరుదులు అక్కా.. అని సంభోదించడం విశేషం
- 'ఉత్తమ అత్త'గా కలెక్టర్‌చే అవార్డు అందుకున్న మాజీ సర్పంచ్ నర్సమ్మ

5

ఘాటెక్కిన ఉల్లి



- పది రోజుల్లో రెట్టింపైన ధర
- కిలో రూ. 40 చేరిన వైనం
- సామాన్యుల్లో పెనుభారం

3



మెదక్ లోక్‌సభకు

పద్మినీ దామోదర్

పటాన్‌చెరు అసెంబ్లీకి రాములమ్మ !

- సిద్దిపేట స్థానానికి కొత్త అభ్యర్థి
- గజ్వేల్ బరిలోకి బలమైన నేత
- మిగతా స్థానాల్లో పాతకాపులే
- గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రణాళికలు
- అధికార పార్టీకి దీటుగా అభ్యర్థుల ఎంపిక వ్యూహం!

4 లో



'స్ఫూర్తియాత్ర'లో ఉద్రిక్తత

కోదండరాం అరెస్టు



- ముందస్తుగా తూప్రాన్‌లో 144 సెక్షన్
- మెదక్, నిజామాబాద్, కామారెడ్డి పోలీసుల మోహరింపు
- కాళ్లకల్ నుంచి వెంబడించిన పోలీసులు
- కోదండరాం వాహనం ఢీకొని మెదక్ డీఎస్పీకి గాయాలు
- శాంతిభద్రతలకు విఘాతం, ప్రమాదంపై రెండు కేసులు నమోదు

4 లో



కోదండరాం వాహనం ఢీ కొనడంతో గాయపడిన డీఎస్పీ

ఇంటర్వ్యూ



ఆరోగ్య సమాజ నిర్మాణానికి

యునిసెఫ్ కృషి

● **యునిసెఫ్ ప్రత్యేక ప్రతినిధి దీపక్‌కుమార్‌దే**

జగదేవ్‌పూర్: ఆరోగ్య సమాజ నిర్మాణానికి యునిసెఫ్ కృషి చేస్తుందని యూనిసెఫ్ ప్రత్యేక ప్రతినిధి దీపక్‌కుమార్‌దే తెలిపారు. పలు విషాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

యునిసెఫ్ ఉద్దేశమేమిటి ?

చిన్నపిల్లలు, గర్భిణుల సమస్యలపై యూనిసెఫ్ పనిచేస్తుంది. వీరు ఆరోగ్యంగా ఉంటే వచ్చే జనరేషన్ పూర్తి ఆరోగ్యవంతంగా ఉంటుంది.

యునిసెఫ్ ద్వారా ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

యునిసెఫ్ 5అంశాలపై పని చేస్తుంది. ఆరోగ్యం, విద్య, పౌష్ఠికాహారం, నీరు-పారిశుధ్యం, పిల్లల పరిరక్షణ.

పిల్లలు, గర్భిణుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

యునిసెఫ్ ఐదు సౌకర్యాలు ఎలా అందుతున్నాయనే దానిపై అధ్యయనం చేసి వాటిని మరింత మెరుగ్గా వారికి అందించడానికి కృషి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో గర్భిణులకు పౌష్ఠికాహారం అందించడంతో పాటు వారు ఆసుపత్రుల్లోనే ప్రసవయ్యేలా అవగాహన కల్పిస్తున్నాం.

జిల్లాలో ఎక్కడెక్కడా ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు?

జిల్లాలోని సిద్దిపేట మండలం లింగారెడ్డిపల్లి, మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామాల్లో యునిసెఫ్ బృందం పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తుంది. ఇక్కడి నివేదిక ఆధారంగా జిల్లా వ్యాప్తంగా తీసుకోవాల్సిన చర్యలను ప్రభుత్వానికి నివేదిస్తాం.






అప్పటి పందిరే అదరహో!

కాలం మారింది. టెక్నాలజీ పుంతలు తొక్కుతోంది. పచ్చని పెళ్లి పందిర్లను కూడా ఇది మారుస్తోంది. అన్ని చోట్ల ఆధునిక హంగులే కనపడుతున్నాయి. కానీ ఎన్ని నూతన పోకడలతో పెళ్లి పందిర్లను ముస్తాబు చేసినా ముత్యాల పందిర్ల కింద అవన్నీ బలాదూరే. పెళ్లిళ్లలో ముత్యాల పందిర్లు క్రమంగా మాయమవుతున్నాయి. ఎల్‌ఈడీ లైట్ల కింద, డిస్కో దీపాల కింద భారీ సెట్టింగ్‌లతో ఇప్పుడు పెళ్లి పందిర్లు వెలిగిపోతున్నాయి. మన పూర్వీకుల ఏర్పరచిన సంప్రదాయాన్ని ఇవి మైమరిపిస్తున్నా వాటి విలువ వాటిదే.

దుబ్బాక: వివాహ సమయంలో పెళ్లిపందిరికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ప్రకృతితో మానవజీవితంతో ముడిపడి ఉందని, ప్రకృతిలోనే సకలదేవతలు కొలువుంటారనేది మన పూర్వీకుల నమ్మకం. మనిషి జీవితంలో ప్రధానమైన ఘటమైన పెళ్లి కార్యక్రమానికి దేవతలందరి ఆశీర్వాదాలుండాలనే భావనతో ప్రకృతితో కూడిన మండపాలను నిర్మించడం ఆచారంగా మార్చారు పెద్దలు. సరిసంఖ్యతో పెళ్లిపందిర్లను నిర్మించి, కొబ్బరి ఆకులతో పచ్చని పందిర్లు నిర్మించేవారు. వీటిని చతురస్రాకారం, అష్టభుజి ఆకారంలో వేయడం పరిపాటి. పందిరి కింద ముత్యాల పందిరిని కొబ్బరి ఆకులతో అందంగా తీర్చుతారు. హిందూ సంప్రదాయం ప్రకారం చాలామంది ఇంటిముందు 16 గుంజలతో పందిరి వేస్తారు. దీనికి తల్లి గుంజలు, పిల్లగుంజలు వేస్తారు. ఈ గుంజలను జాజు, సున్నతో అలకంరిస్తారు. ఈ గుంజలపై గురిగి (చిన్నమట్టికుండ)ని రవికగుడ్డ (జాకెటు వస్త్రం)తో కట్టి, దానిపై కంచుడు (మట్టిప్రమిద)ను పెట్టి పెళ్లికి ముందు రోజు, పెళ్లి రోజు, తర్వాత రోజు ఇలా మూడు రోజులు దీపారాధన చేస్తారు. పచ్చని పందిరిని అల్లనేరెడు, మామిడి, కానుగ, ఆకులతో నింపుతారు. పిల్ల గుంజకు ఒక వస్త్రంలో నవధాన్యాలు, నాణేంను కట్టి వాటిని పెళ్లి కూతురితో కట్టిస్తారు. దానికిందా ముత్యాల పందిరి వేస్తారు. ముత్యాల పందిరి వధూవరులకు రక్షణ వలయంగా భావిస్తారు. పెళ్లి పందిరి వరకు నడిచిన జంట అక్కడికి చేరిన తర్వాత అవాంతరాలు రావొద్దనేది దీని పరమార్థం.

ముత్యాల పందిరి విశిష్టత

రామాయణ కాలంలో రాముడు సచ్ఛమైన ముత్యాలతో పందిరి వేయించుకుని, సీతా దేవిని తన అర్థాంగిగా స్వీకరించారంట. ముత్యాల పందిరి వేయడానికి ప్రధానంగా మనస్సు ప్రశాంతంగా ఉండాలని, ప్రశాంతంగా ఉంటేనే ఏపనైనా స్థితప్రజ్ఞతతో చేస్తారని చెబుతారు. చంద్రుడు



తెలుపు, అతడు ధరించే ఆభరణము ముత్యం కావడంతో ముత్యాల పందిరి అనే మాట వాడుకలోకి వచ్చింది. ఇక పూర్వం అరణ్యాలలో వివాహాలు చేసుకునేవారంట. ఎక్కడ దట్టమైన చెట్లు ఉంటాయో దాన్ని పందిరిగా భావించి పెళ్లిళ్లు చేసుకునేవారంట. ఇదే అనవాయితీగా తర్వాత కాలంలో ఇంటిముంగటే ముత్యాల పందిరి, పెళ్లి పందిరి వేయడం పరిపాటిగా మారింది. ఈ ముత్యాల పందిరిని మేదరి కులస్థులు అలకరించేవారు. వీరు పెళ్లికి ముందు రోజు పందిరి గుంజలు, కొబ్బరి మట్టలు తెచ్చి అందంగా అల్లేవారు. వాటితో పందరిని అందంగా తీర్చిదిద్దేవారు.

ఇప్పుడన్నీ సెట్టింగ్‌లే

ప్రస్తుతం వివాహాలు కల్యాణమండపంలో ఎక్కువగా నిర్వహిస్తుండడంతో ముత్యాల పందిర్ల జాడలేకుండా పోయింది. 16 గుంజల పందిరి పోయి టెంట్ కింద చిన్న పందిరిలో పెళ్లిల్లు సాగుతున్నాయి. రంగురంగుల కాంతులను వెదజల్లే దీపాలంకరణలో వివాహాలు నిర్వహించుకుంటున్నారు. వీటికి ఆర్థిక భారం కూడా ఎక్కువే. ప్రస్తుతం కనీసం పచ్చని ఆకును కూడా తోరణంగా కట్టే పరిస్థితి లేదు. కానీ ఎన్ని నూతనవిధానాలొచ్చినా అనేక విలువలు కలిగిన పాతకాలం నాటి పెళ్లి పందిర్ల కింద ఇవన్నీ తక్కువే.



ఆధునిక కల్యాణ వేదిక సెట్టింగ్

గ్రామ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలి

● **తిరుపతి, గ్రామ కార్యదర్శుల సంఘం డివిజన్ కార్యదర్శి**

ఉద్యోగపర్వం



అర్హులైన గ్రామ కార్యదర్శులకు వెంటనే పదోన్నతులు కల్పించాలి. గ్రూప్-4 ఉద్యోగులుగా ఉన్న కార్యదర్శులను అర్హులైన వారికి గ్రూప్-3 ప్రమోషన్ కల్పించాలి. చాలా సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీర్ఘకాలికంగా ఒకే గ్రామంలో ఉండడం వల్ల కూడా కొన్ని సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే బదిలీలు చేపట్టాలి. ఒక్క గ్రామ కార్యదర్శికి ఒకే గ్రామాన్ని ఇవ్వాలి. నాలుగైదు గ్రామాలను కేటాయించడం ద్వారా అన్ని గ్రామాలకు న్యాయం చేయలేకపోతున్నాం. క్లస్టర్ వారీగా గ్రామ కార్యదర్శులను నియమించాలి. ఇతర గ్రామపంచాయతీలకు వెళ్లినప్పుడు టీఏ, డీఏ అలవెన్స్‌లు ఇవ్వాలి.

- జగదేవ్‌పూర్

మహిమ కలిగిన మధన దుర్గమ్మ

● **హన్మంత్‌రెడ్డి, జగదేవ్‌పూర్‌లోని మధన దుర్గమ్మ దేవాలయం పూజారి**

భక్తి



జగదేవ్‌పూర్: మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని మధన దుర్గమ్మ దేవాలయం ఎంతో మహిమ కలిగినదిగా భక్తులు భావిస్తుంటారు. జగదేవ్‌పూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం గంధమల్లకు వెళ్లే దారిలోని మధనమ్మ వ్యవసాయ బావి వద్ద ఉన్న ఈ దేవాలయానికి మధన దుర్గమ్మగా పేరు వచ్చింది. మూడు దశాబ్దాల క్రితం మదనమ్మ కుటుంబంలోని కొందరికి అంతుచిక్కని ఆరోగ్య పరమైన సమస్య రావడంతో దుర్గమ్మ దేవాలయం నిర్మిస్తామని మొక్కడంతో వారికి ఆరోగ్య సమస్యలు నయమవ్వడంతో ఇక్కడ దుర్గమ్మ దేవాలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఈ ప్రాంత వాసులు మహిమ గల్ల దుర్గమ్మగా కొలుస్తారు. ప్రతి రోజు భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఆదివారం భారీగా భక్తులు వస్తుంటారు. కోరికలు కోరుకొని ముడుపులు కట్టిన భక్తులు వారి కోరక తీరగానే ముడుపు చెల్లించుకుంటారు.



మెదక్ డీఎస్పీని పరామర్శించిన మంత్రి తుమ్మల



మెదక్ డీఎస్పీని పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల

మెదక్ అర్బన్: ప్రొఫెసర్ కోదండరాం అరెస్టు సందర్భంగా తూప్రాన్ టోల్‌గేట్ ప్లాజా వద్ద స్ఫూర్తియాత్ర కారు ఢీకొనడంతో మెదక్ డీఎస్పీ నాగరాజు గాయపడడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయనను పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి



హరిచంద్ (ఫైల్)

శివ్వంపేట: మండలంలోని భీమ్లా తండాకు చెందిన ఓ రైతు పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం ఎస్ఐ గంగరాజు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భీంమ్లాతండాకు చెందిన హరిచంద్(45) మొక్కజొన్న పంట వేయడంతో వర్షాలు సక్రమంగా పడకపోగా, పంట ఎండిపోతుందని దిగులుతో మనస్తాపం చెంది శుక్రవారం ఉదయం పురుగు మందు తాగాడు. గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి అన్న లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలిక అదృశ్యం



శ్రీలత(ఫైల్)

చేగుంట: మండలంలోని రెడ్డిపల్లి కాలనీకి చెందిన తిగుళ్ల శ్రీలత అనే బాలిక ఈ నెల 10వ తేదీ నుంచి కనిపించడం లేదు. చేగుంట ఎస్ఐ సత్యనారాయణ కథనం మేరకు.. 10వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీలత తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికారు. కానీ ఆచూకీ లభించలేదు. తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో 14గొర్రెల మృతి

గజ్వేల్‌అర్బన్/రాయపోల్: కుక్కల దాడిలో 14గొర్రెలు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం అనాజీ పూర్‌లో శనివారం వేకువజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన మన్నె యాదయ్య రోజూ మాదిరిగానే శుక్రవారం రాత్రి తన గొర్రెలను గ్రామ సమీపాన గల తన కొట్టంలో కట్టేసి ఇంటికి చేరుకున్నాడు. శనివారం ఉదయం వెళ్లి చూసే సరికి తన కున్న 50 గొర్రెలలో 14 గొర్రెలు మృత్యువాత పడగా మరో 9 గొర్రెలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి. దాదాపు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు మన్నె యాదయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున యాదయ్యను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

ఘాటెక్కిన ఉల్లి



- పది రోజుల్లో రెట్టింపైన ధర
- కిలో రూ. 40 చేరిన వైనం
- ఆందోళనలో సామాన్యులు

మెదక్ అర్బన్: ఉల్లి ధర మళ్లీ ఘాటెక్కింది. హోల్‌సెల్ మార్కెట్‌లో సరుకు కొరత కారణంగా ఒక్కసారిగా ధర పెరిగింది. పేద, సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీంతో జనం సతమతమవుతున్నారు. రోజు వారి కూరలో ఉల్లి విని యోగం అనివార్యం కావడంతో పెరిగిన ధరతో కొను గోలు చేయక తప్పని పరిస్థితి నెలకొన్నాయి. రెక్కాడితే గానీ.. డొక్కాడని శ్రమజీవులు, మధ్య తరగతి ప్రజలకు పెరిగిన ధర పెనుభారంగా మారింది. పది రోజుల క్రితం ఉన్న ధర ప్రస్తుతం మూడింతలైంది. రెండు వారాల క్రితం కిలో ఉల్లిగడ్డలు రూ. 10నుంచి రూ.15 ఉండగా ప్రస్తుతం రూ. 30నుంచి రూ. 40 వరకు అమ్మకాలు చేస్తున్నారు. దీంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. మున్ముందు వినాయక చవితి, దసరా వంటి ముఖ్యమైన పండగలు ఉన్నాయి. ప్రస్తుతం సాగులో ఉన్న ఉల్లిపంట మార్కెట్‌కు రావడానికి మరో మూడు నెలలు కాలమైనా పడుతుంది. అప్పటి వరకు ప్రస్తుతం విక్రయిస్తున్న ధర నిలకడగా ఉండదనేది నగ్నసత్యం. ప్రస్తుతం ఉన్న ధర మరింత పెరిగే అవకాశాలు ఉంటాయని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

నాగ్‌పూర్ మార్కెట్ నుంచి..

మెదక్ జిల్లాకు మహారాష్ట్ర మార్కెట్ నుంచి ఉల్లిగడ్డలు రవాణా అవుతున్నాయి. మహారాష్ట్రలోని నాసిక్, షిరిడీ తదితర ప్రాంతాల్లో, మధ్యప్రదేశ్‌లో ఉల్లిసాగు అధికంగా జరుగుతుంది.

అక్కడ ఉత్పత్తి అయిన ఉల్లిగడ్డలు మహారాష్ట్రలోని నాగపూర్ మార్కెట్‌కు తరలించి హోల్‌సెల్‌లో అమ్ముతున్నారు. ఆ మార్కెట్ నుంచి ఉల్లిగడ్డలు మెదక్ జిల్లాకు రవాణా చేస్తున్నారు. ఉల్లి ధరలు ఎప్పటికి తగ్గుతా యోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

కొనుగోలు చేయాలంటే కన్నీళ్లొస్తున్నాయి



ఉల్లి ధర అమాంతం పెరగడంతో వినియోగదారులపై పెనుభారం పడుతోంది. ఇంతకు ముందు కిలో రూ. 10 చొప్పున విక్రయించారు. ఇప్పుడు రూ. 30 నుంచి రూ. 40 ధర పలుకుతోంది. దీంతో ఉల్లిగడ్డలు కొనుగోలు చేయాలంటే కన్నీళ్లొస్తున్నాయి.

- భారతమ్మ, గృహిణి

కొరత వల్లే ధర పెరిగింది



ఉల్లి ధర ఒక్కసారిగా పెరిగింది. వారం రోజుల కిందట కిలో రూ. 15చొప్పున అమ్మగా ప్రస్తుతం రూ. 30నుంచి రూ. 40 చొప్పున విక్రయిస్తున్నాం. హోల్‌సెల్ మార్కెట్‌లో సరుకు కొరత వల్ల ధర పెరిగింది. మున్ముందు మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది.

- ఆబేద్, వ్యాపారి

పొలంలో ప్రమాదవశాత్తు కింద పడి రైతు మృతి

కొల్చారం: ప్రమాదవశాత్తు పొలం గట్టుపై నుంచి కింద పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కొల్చారంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుం ది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మ్యాదరి శ్రీకాంత్(32) శుక్రవారం సాయంత్రం పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ గట్టుపై నుంచి కింద పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించికేసు నమోదు చేశారు. మృతుడికి భార్య రూప, కుమారుడు ఉన్నారు.



మృతుడు శ్రీకాంత్

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

పొలంగట్టుపై నుంచి కిందపడి మృతి చెందిన శ్రీకాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చారు. ఆయన వెంట ఉప సర్పంచ్ కృష్ణ, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజాగౌడ్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

యూరియా కలిపిన నీళ్లు తాగి పశువులు మృతి







జగదేవ్‌పూర్‌లోని తిమ్మాపూర్‌లో మృతిచెందిన కాడెద్దు, గేదె, మర్కూక్‌లో మృతి చెందిన ఆవుతో రైతు రాఘవరెడ్డి

జగదేవ్‌పూర్: యూరియా కలిపిన నీళ్లు తాగి పశువులు మృతిచెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరి ధిలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. రైతు దండు బాల్‌నర్సయ్యకు చెందిన కాడెద్దు, పాడిగేదె యూరియా కలిపిన నీళ్లను తాగడంతో పాడిగేదె, ఒక కాడెద్దు మృతిచెందాయి. డ్రిప్ కోసం యూరియా కలి పిన నీళ్లను పైప్‌లైన్ల ద్వారా వదులుతుండగా పశు వులు తాగే హౌస్ వద్ద పైప్‌కు క్యాబ్ బిగించక పోవడంతో యూరియా నీళ్ల హౌస్‌లో నిండాయి. శని వారం సాయంత్రం పశువులు హౌస్‌లో నీళ్లు తాగి మృతిచెందాయి. సుమారు లక్షా యాభై వేల వరకు నష్టం జరిగినట్లు రైతు బాల్‌నర్సయ్య తెలిపారు.

మర్కుక్‌లో...

మర్కుక్: మర్కుక్ మండల కేంద్రానికి చెందిన రాఘవరెడ్డి అనే రైతు పాడి ఆవు అకస్మాత్తుగా మృతి చెందింది. 3 నెలల క్రితం రాఘవరెడ్డి 5 జెర్సీ పాడి ఆవులను కొనుగోలు చేయగా గతంలోనే 3 ఆవులు ఈత ఈనిన నాలుగైదు రోజుల్లోనే మృతి చెందాయి. కాగా రెండు రోజుల క్రితం ఈత ఈనిన మరో ఆవు శనివారం మృతిచెందింది. 4 ఆవులు చనిపోవడంతో దాదాపు 3లక్షల నష్టం చేకూరిందని, తమను ప్రభు త్వమే ఆదుకోవాలని రాఘవరెడ్డి కోరాడు.

మహిళ ఆత్మహత్య

మర్కుక్: ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని మహిళ మృతి చెందిన సంఘటన మర్కుక్ మండలం గంగాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కల్పన(30) ఈ నెల10న కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఆమె రాత్రి 10గంటల ప్రాంతం లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. కల్పన భర్త బాల్‌రాజే కిరోసిన్ పోసి హత్య చేసి ఉంటాడని కల్పన తల్లిదండ్రులు ఆరోపిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమో ు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ యూసుఫ్ తెలిపారు.

సంగారెడ్డిలో మెడికల్ కళాశాల కోసం 17నుంచి ఆమరణ నిరాహార దీక్ష

● మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీ నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని స్థానిక మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. సంగారెడ్డిలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపామన్నారు. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మంత్రి హరీశ్‌రావు పక్షపాత ధోరణితో సంగారెడ్డిలో ఏర్పాటు కావాల్సిన మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేటలో ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. సంగారెడ్డిలో ప్రతిపాదించిన మెడికల్ కళాశాలను సిద్దిపేటలో ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మూడు నెలల క్రితం ఆందోళనలు చేపట్టామని, అయినా ఎలాంటి ప్రస్తావనగానీ, ప్రకటన గానీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేయకపోయారన్నారు. సంగారెడ్డిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి, శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించే వరకు పోరాటం చేస్తామని జగ్గారెడ్డి హెచ్చరించారు. ఈ నెల 17న సంగారెడ్డిలోని తన నివాసం నుంచి భారీ ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద ఆమరణ నిరాహారదీక్షను ప్రారంభిస్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

కోదండరాం అరెస్టు దుర్మార్గపు చర్య

తెలంగాణ సాధన కోసం సకల జనులను సమీకరించి ఎన్నో ఉద్యమాలను నిర్వహించిన జేఏసీ ఛైర్మన్ కోదండరాంను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు ఎంతో అండగా నిలిచిన కోదండరామ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు యాత్రలు చేస్తుంటే జీర్ణించుకోలేని సీఎం కేసీఆర్ అణగదొక్కుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం కోదండరామ్‌తోపాటు జేఏసీ శ్రేణులను అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు. నియంతృత్వపాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్ గద్దెను కూల్చే రోజులు దగ్గరల్లోనే ఉన్నాయన్నారు.

'ఆశాజ్యోతి'కి అండగా ఉంటా

● రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి

గజ్వేల్‌అర్బన్: 'ఆశాజ్యోతి'కి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ పరిధిలోని ఆశాజ్యోతి కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల పరిధితో పాటు ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా ఆశాజ్యోతి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తాను వ్యక్తిగతంగా స్నేహితులు, పార్టీ కార్యకర్తలు, నాయకుల ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేస్తానని భూంరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్పీ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, జగదేవ్‌పూర్ జడ్పీటీసీ రామచంద్రం, డాక్టర్ మల్లయ్య, నాయకులు నారాయణరెడ్డి, ఆకుల దేవేందర్, భూపాల్‌రెడ్డి, నర్సింగరావు, ఆశాజ్యోతి ఫాదర్ ఆల్విన్, సుపీరియర్ ఫాదర్ ఫెలిక్స్, ఫాదర్ మైకేల్, ఆనంద్, కోఆర్డినేటర్ వీరబాబు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మడుపు భూంరెడ్డి

'అమరుల స్ఫూర్తియాత్ర'లో ఉద్రిక్తత

● జేఏసీ ఛైర్మన్ కోదండరాం, నేతల అరెస్టు ● తూప్రాన్ టోల్‌ప్లాజా వద్ద తీవ్ర ఉద్రిక్తత ● ముందస్తుగా తూప్రాన్‌లో 144 సెక్షన్ అమలు ● మెదక్, నిజామాబాద్, కామారెడ్డి పోలీసుల మోహరింపు ● మెదక్ డీఎస్పీకి గాయాలు ● అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలింపు ● కోదండరాం పర్యటనపై తూప్రాన్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు







తూప్రాన్ టోల్‌ప్లాజా వద్ద కోదండరాం వాహనాన్ని అడ్డుకున్న పోలీసులు, ఆరెస్టయిన టీజేఏసీ నాయకులు, టోల్‌ప్లాజా వద్ద మోహరించిన పోలీసులు

తూప్రాన్: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి ఆశయాల సాధనకు నిజామాబాద్‌లో టీజేఏసీ ఛైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన 'అమరవీరుల స్ఫూర్తియాత్ర'ను మెదక్ జిల్లా తూప్రాన్‌లో శనివారం పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తెల్లవారుజాము నుంచే నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల పోలీసులను భారీగా తూప్రాన్‌కు తరలించారు. అర్ధరాత్రి నుంచే తూప్రాన్‌లో 144 సెక్షన్ అమలు చేశారు. టోల్‌ప్లాజా వద్ద భారీగా పోలీసులను మోహరించి కోదండరాంను, జేఏసీ నేతలను అరెస్టు చేశారు. దీంతో టోల్‌ప్లాజా వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కోదండరాంను కౌడిపల్లి పోలీసుస్టేషన్‌కు, టీజేఏసీ నేతలను పలు పోలీసుస్టేషన్లకు తరలించారు. అరెస్టు సమయంలో కోదండరాం వాహనం ఢీకొని మెదక్ డీఎస్పీ గాయపడ్డారు. ఈ ప్రమాదంపై, 144 సెక్షన్ ఉల్లంఘనపై తూప్రాన్ పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. కాగా.. యాత్ర కోసం టీజేఏసీ నేతలు పెట్టుకున్న అనుమతులను పోలీసులు తిరస్కరించారు. బహిరంగసభ కాకుండా హౌస్ మీటింగ్ నిర్వహిస్తామని కోదండరాం, జేఏసీ నాయకులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ మార్గంలోని మెదక్ జిల్లా తూప్రాన్‌లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి 144 సెక్షన్‌ను మూడు రోజుల పాటు అమలు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. మెదక్ ఏఎస్పీ రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరించారు. తూప్రాన్ ఇన్‌చార్జి, మెదక్ డీఎస్పీ నాగరాజు, సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న, తూప్రాన్, రామాయంపేట సీఐలు లింగేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డిలతోపాటు, జిల్లాలోని పలువురు ఎస్ఐలు తూప్రాన్‌లో మోహరించారు. మేడ్చల్‌కు కోదండరాం వచ్చినట్లు సమాచారం రావడంతో అరెస్టులకు సిద్ధమయ్యారు. కోదండరాం ప్రయాణిస్తున్న వాహనం నంబరు తెలియకపోవడంతో దాని కోసం వెతకసాగారు. కాళ్లకల్‌లోకి వచ్చినట్లు సమాచారం అందడంతో టోల్‌ప్లాజా వద్దకు రాగానే పోలీసులు ఆయన వాహనాన్ని చుట్టుముట్టారు. దీంతో ఆయన వెంటే ఇతర వాహనాల్లో వస్తున్న టీజేఏసీ నాయకులు ఆందోళన చేశారు. వాహనం నుంచి దిగాలని కోదండరాంను కోరినా ఆయన ఒప్పుకోలేదు. చివరకు అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించి, సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న కోదండరామ్ వాహనంలోకి ఎక్కారు. కోదండరాంను నిజామాబాద్ తరలిస్తున్నట్లు ప్రకటించిన పోలీసులు, దారి మళ్లించి శివ్వంపేట, నర్సాపూర్ మీదుగా కౌడిపల్లి పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. వెంటొచ్చిన టీజేఏసీ నాయకులను ముందుగా తూప్రాన్ పోలీసుస్టేషన్‌కు అక్కడ నుంచి మెదక్ మీదుగా పాపన్నపేట పోలీసుస్టేషన్‌కు తరలించారు. తూప్రాన్ టోల్‌ప్లాజా వద్ద టీజేఏసీ జిల్లా కన్వీనర్లు సడిమెల యాదగిరి (మెదక్), తుల్జారెడ్డి(సంగారెడ్డి)లను అరెస్టు చేశారు.

తూప్రాన్‌లో రెండు కేసులు

కోదండరాం పర్యటనలో తూప్రాన్ పోలీసుస్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. వాహనాన్ని పక్కకు తప్పించేందుకు ముందు నిలబడిన మెదక్ డీఎస్పీ నాగరాజుకు కోదండరాం ప్రయాణిస్తున్న వాహనం ముందు బంపర్ ఢీకొన్నది. దీంతో నాగరాజుకు బలమైన గాయమై, కిందపడిపోయారు. ఆయనను అంబులెన్స్‌లో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. దీంతో కోదండరాం వాహనం, డ్రైవర్ రతన్‌రావులపై సెక్షన్ 337 కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా, తూప్రాన్‌లో 144 సెక్షన్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కల్గించారని కోదండరాం, మరో 29 మందిపై 151 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

అధికార దుర్వినియోగం చేస్తున్నారు

- జేఏసీ ఛైర్మన్ కోదండరాం

రాష్ట్రంలో అధికార దుర్వినియోగం చేస్తున్నారని కోదండరాం టీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తూప్రాన్ టోల్‌ప్లాజా వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక మాఫియా వాళ్లదే.. భూముల దందా వాళ్లదే.. కాంట్రాక్టులు వాళ్లవే... అంటూ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ఈ అధికార దుర్వినియోగాన్ని, విచ్చలవిడితనాన్ని మేము వ్యతిరేకిస్తున్నందున వాళ్లకు ఎక్కువ కోపం వస్తోందన్నారు. మమ్మల్ని నాలుగు పోలీసు వాహనాలు తరుముతూ వచ్చాయని ఆయన ఆరోపించారు.

రెండుగంటల పాటు పోలీసుల అదుపులో

కౌడిపల్లి: నాటకీయ పరిణామాల మధ్య ప్రొఫెసర్ కోదండరాంను మధ్యాహ్నం 2:15 నుంచి సాయంత్రం 4:15గంటల వరకు కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. కోదండరాంను కలువడానికి వచ్చిన టీజేఏసీ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీల నాయకులతోపాటు కోదండరాంకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మల్కాజిగిరి జేఏసీ కన్వీనర్ సుకన్య, మెదక్ డీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్‌ను పోలీసులు అడ్డుకుని వారిని వేరే ప్రాంతాలకు తరలించారు.

కాంగ్రెస్‌లో ముందస్తు కసరత్తు

● మెదక్ లోక్‌సభ అభ్యర్థిగా పరిశీలనలో పద్మినీ దామోదర్

● పటాన్‌చెరు అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎంపీ విజయశాంతి

● అసెంబ్లీకి అందరూ పాతకాపులే

● సిద్దిపేట అసెంబ్లీకి కొత్త అభ్యర్థి కోసం అన్వేషణ

● గజ్వేల్‌లో బలమైన అభ్యర్థిని నిలిపే యోచన

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి: కాంగ్రెస్‌లో అప్పుడే ఎన్నికల కసరత్తు మొదలైంది. షెడ్యూలు ప్రకారం 2019లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ ఆర్నెల్లు ముందుగా రావచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పోటీకి సిద్ధంగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతున్నది. ఈసారి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఆభ్యర్థులకు దీటైన అభ్యర్థులను నిలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. మెదక్ పార్లమెంట్ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డితో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి రాజనర్సింహ సతీమణి పద్మిని పేరును పార్టీ ఉమ్మడి జిల్లా నాయకత్వం పరిశీలిస్తున్నది. పద్మిని కూడా రాజకీయాల పట్ల ఆసక్తిగానే ఉన్నారు. ఈమెను పోటీకి దించేందుకు రాజనర్సింహ సుముఖంగానే ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

అసెంబ్లీకి చాలా వరకు పాతకాపులే

అసెంబ్లీ నియోజకవర్గాలకు చాలా వరకు పాతకాపులే అభ్యర్థులుగా ఉండనున్నారు. అందోలు నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గీతారెడ్డి, నర్సాపూర్‌కు మాజీ మంత్రి వి.సునీతారెడ్డి, సంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి అభ్యర్థులుగా ఖరారు కానున్నారు. దుబ్బాక నుంచి మాజీ మంత్రి ముత్యంరెడ్డిని పోటీకి దింపాలని జిల్లా నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. అయితే ఈ నియోజకవర్గ టికెట్‌ను ముత్యంరెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి నర్సాగౌడ్, సోమేశ్వర్‌రెడ్డి, మనోహర్‌రావు ఆశిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇక ఖేడ్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎంపీపీ అధ్యక్షుడు, డాక్టర్ పి.సంజీవరెడ్డిలను సమన్వయపర్చి ఒకరిని ఖేడ్ అసెంబ్లీకి, ఇంకొకరిని జహీరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేయించాలని జిల్లా నాయకత్వం భావిస్తున్నది. మెదక్ అసెంబ్లీ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, సుప్రభాతరావు ఆశిస్తున్నారని, తిరుపతిరెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నందున ఆయన అభ్యర్థిత్వం పరిశీలనకు వస్తుందో లేదో తెలియదని పార్టీ వర్గాలు తెలిపాయి.

పటాన్‌చెరుకు విజయశాంతి?

పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సినీనటి, మాజీ ఎంపీ విజయశాంతిని పోటీ చేయించాలని జిల్లా నాయకత్వం ఆలోచిస్తున్నది. గత సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ నుంచి పోటీ చేసి, ఓడినప్పటి నుంచి ఆమె క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే పటాన్‌చెరు అర్బన్ నియోజకవర్గం కావడంతో విజయశాంతిని పోటీకి దింపితే బావుంటుందని కొందరు జిల్లా నాయకులు పార్టీకి ప్రతిపాదించినట్టు తెలిసింది. కాగా ఈ టిక్కెట్‌ను కార్పొరేటర్ శంకర్‌యాదవ్, జడ్పీలో కాంగ్రెస్ నేత కె.ప్రభాకర్, అమీన్‌పూర్ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ కూడా ఆశిస్తున్నట్టు పార్టీవర్గాలు తెలిపాయి.

గజ్వేల్‌కు బలమైన అభ్యర్థి

సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నుంచి బలమైన అభ్యర్థిని పోటీకి దింపాలని కాంగ్రెస్ యోచిస్తున్నది. స్థానికంగా పలుకుబడి ఉన్న ముఖ్య నాయకుడిని కాంగ్రెస్‌లో చేర్చుకుని, పోటీ చేయించాలని జిల్లా నాయకత్వం భావిస్తున్నది. ఇక మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలో కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేసినా కష్టమే. కనీసం గట్టిపోటీ ఇవ్వాలన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయి నాయకుడిని పోటీలో నిలపాలని నాయకత్వం ఆలోచిస్తున్నది.

ఊరంతా ఎలమందలే!

- 'వాడి'లో జీవనోపాధిగా గొర్రెల పెంపకం
- వందకు పైగా గొర్రెల మందలు
- గ్రామం చుట్టూ కాపర్లే
- మెజార్టీ కుటుంబాల ఉపాధిగా కులవృత్తి
- 150 కుటుంబాల్లో ప్రతి ఇంటా గొర్రెలే



గొర్రెల మందను మేతకు తీసుకెళ్తున్న కాపరి

మెదక్ రూరల్: ఆ ఊరంతా గొర్రెలే.. ప్రతి ఇంటి ముందు వందల్లో గొర్రెల మంద.. తరాలుగా వాడి కుర్మల కులస్తులు గొర్రెల పెంపకాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకొని జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందని కాలం నుంచే ఈ గ్రామంలో అధిక శాతం కుర్మ కులస్తులు గొర్రెల పెంపకం చేపట్టి ఉపాధి మార్గంగా మార్చుకున్నారు. గ్రామ శివారులో ఎటు వైపు చూసినా గొర్రెల మందలే దర్శనమిస్తాయి. ఆ ఊరిలో గొర్రెల పెంపకంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

ఊరికో ప్రత్యేకత ఉంటుంది.. వారుండె వాతావరణాన్ని బట్టి ఉపాధి మార్గాన్ని ఎంచుకుంటారు.. సాగు నీరుంటే వ్యవసాయం.. పరిశ్రమలుంటే కార్మికులుగా.. ఇలా అక్కడున్న వనరులను బట్టి ఉపాధి మార్గాలుగా మారుతాయి. కానీ ఈ గ్రామంలో చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో ఊరంతా గొర్రెల పెంపకాన్ని జీవనోపాధిగా ఎంచుకున్నారు. తాతల కాలం నుంచి అదే వృత్తిని కొనసాగిస్తున్నారు. నాడు తాతలు పోషించిన గొర్రెలను నేటి మనవళ్ల వరకు సాగిస్తూ ఉపాధి పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకానికి శ్రీకారం చుట్టడానికి ఇలాంటి గ్రామాలే ఉదాహరణలేమోనన్నట్లుగా ఇక్కడ అనిపిస్తుంటుంది.

హవేళీఘణపూర్ మండలం వాడి గ్రామంలో అత్యధిక కుటుంబాలు గొల్ల కుర్మలే. ఈ గ్రామంలో కేవలం మూడు కులాల వారే జీవిస్తున్నారు. అందులో మెజార్టీ గొల్ల కుర్మలు కాగా మిగతా రెండు రెడ్డి, ముదిరాజ్ వాళ్లు. ఇతర కులాల వారు వ్యవసాయ ఆధారితంగా జీవిస్తుంటే గొల్ల కుర్మలు మాత్రం గొర్రెల పెంపకంతో ఉపాధి పొందుతున్నారు. గ్రామంలో 1200 జనాభా ఉంటే అందులో 800 మంది గొల్ల కుర్మలే. 150 కుటుంబాలున్న ప్రతి ఇంటా గొర్రెలను పెంచుతున్నారు. కుటుంబమంతా వాటి పోషణ కోసమే శ్రమిస్తుంటారు. దీంతో అటవీ ప్రాంతంలోనే వీరి జీవనం సాగిస్తుండడంతో చదువు లేక నిరక్ష్యరాసులుగానే మిగిలిపోయారు. దాదాపు వారి కుటుంబాల్లో చదువుకున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. ప్రతి ఇంటికీ 50 నుంచి 100కు పైగా గొర్రెలుండడంతో, వాటిని మేతకు తీసుకెళ్లడం, రాత్రంతా కాపలా ఉండడంతో జీవితం మొత్తం అదే పనిగా జీవిస్తున్నారు.

ఈ ప్రాంతం గొర్రెల పెంపకానికి అనుకూలంగా ఉండడమే..

వాడి గ్రామం రెండు జిల్లాల సరిహద్దులో ఉంది. మెదక్-కామారెడ్డి జిల్లాల సరిహద్దులో దట్టమైన అడవీ ప్రాంతానికి సమీపంలో ఉండడంతో ఈ గ్రామానికి చెందిన గొల్ల కుర్మలు గొర్రెల పెంపకానికి అనువైన ప్రాంతంగా ఎంచుకున్నారు. అటవీ విస్తీర్ణం అధికంగా ఉండడం వల్ల ప్రతీ ఇంటా సుమారు వంద వరకు గొర్రెలను సులభంగా పెంచుకోవడానికి అనువైన ప్రాంతంగా మారడం మరో కారణం. ప్రతీ ఉదయం గ్రామంలో నుంచి సుమారు వంద వరకు గొర్రె మందలు అటవీ ప్రాంతానికి తరలివెళ్తూ ఉంటాయి. ఆ గ్రామంలోని కుర్మ వాడలో ప్రతి ఇంటా గొర్రెల మంద నివాసం కోసం ప్రత్యేకంగా వేసిన పూరి గుడిసెల షెడ్లూ కనిపిస్తాయి. గొర్రె పిల్లల గెంతులు, అరుపులు ఆ కాలనీలో అదో ప్రత్యేకత. రోజంతా వాటిని అటవికి తీసుకెళ్లడం, తీసుకురావడం ఇంట్లో ఉండే వారు వంతుల వారీగా వెళ్తూ ఉంటారు. ఆడా, మగా తేడా లేకుండా కుటుంబ సభ్యులంతా వాటిని పెంచుతూ జీవనోపాధి పొందుతున్నారు.

గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు

వాడిలో సుమారు ఐదు వేలకు పైగా గొర్రెల పెంపకం సాగుతుంది. ఏటా వర్షాకాలం సీజన్‌లో వైద్యం చేయడానికి వెటర్నరీ అధికారులు ప్రత్యేకంగా ఈ గ్రామాలను ఎంచుకుంటారు. సిబ్బందంతా ముందుగానే సమాచారం ఇచ్చి వారం రోజుల పాటు వ్యాధుల నివారణ కోసం చికిత్సలు అందజేస్తారు.

తాతల కాలం నుంచి ఇదే వృత్తి

- బక్కంగారి బాలయ్య, వాడి



తాతల కాలం నుంచి గొర్రెలే వృత్తిగా బతుకుతున్నాం. కుల వృత్తి కావడంతో ఇదే ఉపాధి నిస్తుంది. అందు బాటులో అడవి ఉండడం వల్ల గొర్రెలు పెరిగినా ఇబ్బంది లేదు.

గొర్రెల పెంపకం కష్టమైనదే

-ఎల్లవ్వ



గొర్రెల పెంపకం ఎంతో కష్టమైంది. ఇంట్లో ఎంతటి ఇబ్బందులొచ్చినా సమయానికి గొర్రెలను తీసుకెళ్లాల్సిందే. ఇంట్లో వారికి ఏ కష్టమొచ్చినా వాటిని ఇంటి వద్దే ఉంచుకోలేం.

సర్కారు గుర్తించింది

- జూకంటి మొగులయ్య, వాడి



ప్రభుత్వం ఇన్నాళ్లకు గొర్రెల కాపరులను గుర్తించింది. ఎన్నో ఏళ్లుగా కష్టనష్టాలకు ఓర్చాం. నష్టాలనూ చూశాం. ఒక్క గొర్రెకు వ్యాధి సోకిందంటే మందలోని అన్నిటి ప్రాణాలు పోతాయి.

స్థలాన్ని కేటాయించాలి

- పుల్లంగారి సాయిలు

గొర్రెల కాయడమంటే రైతుల నుంచి చాలా ఇబ్బందులు ఎదుర్కోవాలి. వారి పొల్లాల్లోకి గొర్రెలు వెళితే భూ యాజమానులు తిట్టే తిట్లు భరించలేకపోతాం.

కేసుల పెండింగ్ తగ్గిస్తాం

- హత్య కేసులపై వేగంగా దర్యాప్తు
- తూప్రాన్‌లో మహిళ హత్యపై కొన్ని క్లూస్ దొరికాయి
- జిల్లా ఎస్పీ చందనాదీప్తి


పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ

తూప్రాన్‌రూరల్: జిల్లాలో జరిగే నేరాలు, ఘోరాలపై నమోదవుతున్న కేసుల పెండెన్సీని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ చందనదీప్తి అన్నారు. హత్య కేసులు మూడు నెలలకన్నా ఎక్కువ కాలం పెండింగులో ఉండడానికి వీలు లేదని, వాటిపై దర్యాప్తు నేరస్తుల అరెస్టు, రికవరీ తదితర పనులన్నీ తక్కువ కాలంలోనే పూర్తి చేయాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. శనివారం సాయంత్రం ఆమె తూప్రాన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రావెల్లి శివారులో జరిగిన మహిళ హత్య ఘటనపై ఆమె వివరాలను తీసుకున్నారు. రికార్డులను పరిశీలించి కేసుల నమోదు, పెండెన్సీ గురించి ఇక్కడి అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ.. గత యేడాదిలో జిల్లాలో జరిగిన హత్య కేసుల్లో డిటెక్ట్ కానివి చాలా ఉన్నాయని, వాటి పై దర్యాప్తు పూర్తిచేసి హంతకులను త్వరగా పట్టుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. గత యేడాదికన్నా ఈ ఏడు నెలల్లోనే హత్యల సంఖ్య చాలా తగ్గిందని ఆమె తెలిపారు. ఇటీవల రావెల్లి శివారులో హైవే బైపాస్ రోడ్డు పక్కన జరిగిన మహిళ హత్య కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని, కొన్ని ఆధారాలను సేకరించినట్లు, త్వరలోనే హంతకులను పట్టుకుంటామని చందనదీప్తి తెలిపారు. జేఏసీ చైర్మన్ కోదండరాం అరెస్టు గురించి అడిగినపుడు నో కామెంట్ అన్నారు. ఎస్పీ ఆకస్మికంగా సందర్శించినపుడు ఎస్.ఐ 2 శ్రీనివాస్ తప్ప పోలీసు అధికారులెవరూ లేరు.

'అంకుర' బోధనకు శ్రీకారం

జిల్లాలో వంద పాఠశాలలను ఎంపిక చేసిన కలెక్టర్

వెల్దుర్తి: ప్రాథమిక విద్యాబోధనలో కొత్త మెళకువలు పాటించి విద్యార్థులకు పటిష్టమైన విద్యనందించేందుకు జిల్లా కలెక్టర్ అంకుర బోధనకి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని వంద ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి, ఒక్కో పాఠశాలకు రూ. లక్ష చొప్పున విద్యాసామగ్రి కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే మెదక్ జిల్లాలో కలెక్టర్ ఈవిద్యావిధానం అమలు కోసం ప్రత్యేకంగా కరికులం తయారు చేసి సిద్ధం చేశారు. ఆంగ్లం, తెలుగు, సామాన్యశాస్త్రం అన్నీ కలిపి పుస్తక ఏర్పాటుతో విద్యావిధానం అమలు చేస్తారు. దీనివల్ల ఏకోపాధ్యాయ పాఠశాలలోని బోధన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు న్యాయం జరగడమే కాకుండా నాణ్యమైన విద్య అందుతుంది. అంకుర విద్యాబోధనను త్వరలో ప్రారంభించి వారాంతపు పరీక్షలకు కలెక్టర్ సమాయత్తం కానున్నారు. కొత్త విధానం ఏర్పాటుతో రాష్ట్ర ప్రాథమిక విద్యాబోధనకు ఈ కరికులం మార్గదర్శకం కానుంది. నాణ్యమైన విద్యనందేందుకు అంకుర విద్యాబోధన దోహద పడుతుండగా పలువురు విద్యావంతులకు మార్గదర్శకం కానుంది.

గులాబీ లీడర్ల డిష్యూం.. డిష్యూం

- డిప్యూటీస్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద నేతల పిడిగుద్దులు
- కాంట్రాక్ట్ పనుల్లో 'కమీషన్'పై గొడవ

ఆంధ్రజ్యోతి, మెదక్: ఇద్దరూ అధికారపార్టీ నేతలే. అందులో ఒకరు నామినేటెడ్ పదవిలో చైర్మన్‌గా ఉన్నారు. మరొకరు సీనియర్ నేత. బిల్లు చెల్లింపుల వ్యవహారంలో ఇద్దరి మధ్య మాటామాట పెరిగింది. ఒకరిపై ఒకరు కలబడి చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. ప్రస్తుతం ఈ అంశం జిల్లా టీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇద్దరూ ఒకే మండలానికి చెందిన వారే కావడం విశేషం. మెదక్ నియోజకవర్గంలోని ఓ మార్కెట్ యార్డులో మాజీ ఎమ్మెల్యే సోదరుడు రూ.10 లక్షల మేర అభివృద్ధిపని పూర్తి చేశాడు. బిల్లు కోసం సంతకం చేయాలని సదరు మార్కెట్ కమిటీ చైర్మన్‌ను అడగ్గా.. తనకు 20 శాతం కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో సదరు కాంట్రాక్టర్ ఓ టీఆర్ఎస్ సీనియర్ నేతకు ఈ విషయాన్ని వివరించాడు. కమీషన్ అడిగిన అంశాన్ని పార్టీ రాష్ట్రనేత దృష్టికి తీసుకెళ్లేందుకు సీనియర్ నేత మూడు రోజుల క్రితం డిప్యూటీ స్పీకర్ కార్యాలయానికి వెళ్లాడు. అంతలోనే అక్కడికి మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా వచ్చాడు. 'తాను కమీషన్ అడగకున్నా.. ఎందుకు దుష్ప్రచారం' చేస్తున్నావంటూ సీనియర్ నేతను నిలదీశాడు. 'నీవు రూ.2లక్షలు అడిగావు.. ఇదే విషయాన్ని రాష్ట్ర నేతకు చెప్పేందుకే వచ్చాను' అంటూ సదరు నాయకుడు ఘాటుగా జవాబిచ్చాడు. ఇద్దరి మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం సాగింది. చుట్టుపక్కల నేతలు, కార్యకర్తలు ఉన్నారనే విషయాన్ని మరిచి ఒకరిపై ఒకరు పడి చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. అక్కడే ఉన్న కొందరు స్థానిక నేతలు కలగజేసుకుని ఇద్దరినీ విడిపించి చేరో దిక్కున పంపించారు. పార్టీ నేతలే క్యాంపు కార్యాలయం వద్ద తన్నుకోవడం పార్టీ శ్రేణుల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల విభేదాలతో రచ్చకెక్కగా ఈసారి ఏకంగా భౌతిక దాడుల వరకు తెగబడటం ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

అంతా కలిసి మెలిసి!

- 16 మంది ఒకే చోట ఉమ్మడిగా నివసిస్తున్న కుటుంబం
- అత్తను కోడళ్లు అమ్మా.. అని వదినలను మరుదులు అక్కా.. అని సంభోదించడం విశేషం
- 'ఉత్తమ అత్త'గా కలెక్టర్‌చే అవార్డు అందుకున్న మాజీ సర్పంచ్ నర్సమ్మ


'ఉత్తమ అత్త' అవార్డు అందుకుంటున్న మాజీ సర్పంచ్ (ఫైల్)

నర్సాపూర్: ప్రస్తుతం పెళ్లిళ్లు అయ్యాయంటే చాలు.. విడిపోవాలని ఆలోచిస్తారు. అటువంటిది ఒక ఇంట్లో 16 మంది ఉమ్మడిగా నివసించడం విశేషం. వారే నర్సాపూర్ మండలం రెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ నర్సమ్మ కుటుంబం. నర్సమ్మకు నల్గురు కుమారులు. పెద్ద కుమారుడు ఆంజనేయులుగౌడ్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధికార ప్రతినిధి కాగా, మరో కుమారుడు భరత్ రెడ్డిపల్లి సర్పంచ్. ఇంకొకరు వ్యవసాయం చేస్తారు. అందరికంటే చిన్న పృథ్వీ జూనియర్ కాలేజీ నడిపిస్తున్నాడు. ఇందులో ముగ్గురు కుమారుల వివాహం అయింది. పెద్దలు, పిల్లలు కలిసి మొత్తం 16 మంది రెడ్డిపల్లిలోని వారి సొంత ఇంట్లో ఒకే చోట ఉమ్మడి కుటుంబంగా ఉంటున్నారు. విశేషమేమంటే కోడళ్లు వారి అత్తను ఎవరైనా అత్త అని పిలుస్తారు. కాని ఈ ఇంట్లో మాత్రం అత్తను కూడా తల్లిగా భావిస్తూ అమ్మా.. అని సంభోదించడం విశేషం. అదేవిధంగా అన్నల భార్యలను వదినా.. అని పిలుస్తారు. కాని వీరి ఇంట్లో మాత్రం వదినలను అక్కా.. అని సంభోదిస్తారు. ఇంత మంది ఒకే చోట ఉన్నా ఎప్పుడు ఒకరినొకరికి గొడవలు పడిన ఘటనలు అసలే లేకపోవడం విశేషం. పైగా మాజీ సర్పంచ్ అయిన నర్సమ్మ కోడళ్లను కూడా సొంత కూతుళ్ల మాదిరిగా చూసుకుంటుండగా కోడళ్లు కూడా ఆమెను ఓ అమ్మలాగా చూసుకుంటూ వీరి మధ్య ఎటువంటి చిన్న గొడవలు వచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఎప్పుడూ కలిసి ఉంటూ ఎవరి పనులు వారు చేసుకుంటూ ఎంతో హాయిగా ఉంటున్న వీరు నేటి తరానికి ఆదర్శంగా ఉన్నారని చెప్పవచ్చు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 8న కలెక్టర్ భారతి హోళికేరి చేతుల మీదుగా మెదక్‌లో ఉత్తమ అవార్డు అందుకుంది రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ నర్సమ్మ. అన్నదమ్ములు కూడా అన్న మాటకు ఇప్పటికి జవదాటక పోవడం ఆ కుటుంబంలో మరో విశేషం.

కలిసి ఉంటేనే బాగుంటుంది

-నర్సమ్మ, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్

అందరూ కలిసి ఒక దగ్గర ఉంటేనే బాగుంటుంది. మేమందరం కొన్నేళ్లుగా కలిసి ఉంటున్నాం. ఏనాడూ చిన్న ఘర్షణ కూడా పడలేదు. కోడళ్లు కూడా నన్ను తల్లిలాగా చూసుకుంటున్నారు.

సినిమాలు

నర్సాపూర్	
సాయి	జయ జానకీనాయక
శ్రీనివాస	నేనేరాజు నేనే మంత్రి

రామాయంపేట	
సంతోష్	నక్షత్రం
సాయిరామ్	ఫిదా

పెద్దశంకరంపేట	
లక్ష్మీ	జయ జానకీనాయక

మెదక్	
సినీమ్యాక్స్	ఫిదా
గంగినేని	నేనేరాజు నేనే మంత్రి
సాగర్	లై



విద్యార్థులపై దాడికి నిరసనగా అల్లాదుర్గంలో తెలియజేస్తున్న నేతలు

'ఎన్ఎస్‌యూఐ'పై దాడి అమానుషం

అల్లాదుర్గం: జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం తలపెట్టిన స్ఫూర్తి యాత్రకు మద్దతు తెలిపిన ఎన్ఎస్‌యూఐ విద్యార్థులపై దాడి చేయడం అత్యంత అమానుషమని ఎన్ఎస్‌యూఐ అల్లాదుర్గం,వట్‌పల్లి అధ్యక్షులు మహేష్,ఖాజాలు అన్నారు.ఈ దాడిని నిరసిస్తూ శనివారం స్థానికంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తి యాత్రకు మద్దతు తెలుపుతూ వారి కార్యక్రమంలో పాల్గొంటున్న ఎన్ఎస్ యూఐ విద్యార్థులపై లాఠీలు ఝుళిపించడం, వారిని విచక్షణా రహితంగా కొట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థులపై అనుసరిస్తున్న తీరును విడనాడకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వికాస్, రజనీకాంత్, నిఖిల్, మనోజ్, దత్తు, పరమేశ్వర్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

కోత్వాన్‌పల్లిలో దుస్తుల పంపిణి

రేగోడు : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు అందిస్తుందని కోత్వాన్‌పల్లి సర్పంచ్ రవీందర్ అన్నారు. శనివారం రేగోడు మండలంలోని కోత్వాన్‌పల్లి పాఠశాల విద్యార్థులకు దుస్తువుల పంపిణి చేశారు. ప్రభుత్వం కేజీ టూ పీజీ, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం లాంటి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

గుట్టకిందిపల్లి పంచాయతీగా గుర్తించాలి'



పంచాయతీ కార్యదర్శికి తీర్మానాన్ని అందజేస్తున్న వార్డు సభ్యులు

మెదక్ రూరల్: గుట్టకిందిపల్లి మదిర గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మార్చాలని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ శనివారం తీర్మానించింది. గ్రామ సర్పంచ్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో పంచాయతీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మదిర గుట్టకిందిపల్లిలో 500లకు పైగా జనాభా ఉన్న దృష్ట్యా ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని తీర్మానం చేసి పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పాల్గొన్నారు.

'హరితమిత్ర'గా ఒకటో వార్డు

- రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన మెదక్ మున్సిపాలిటీ
- మూడేళ్లలో నాటిన మొక్కలు 50 వేలకు పైనే
- నెంబర్ వన్‌గా నిలిచిన తారకరామనగర్ కాలనీ
- ఆగస్టు 15న కలెక్టర్ నుంచి అవార్డు అందుకోనున్న కౌన్సిలర్ అనిల్‌కుమార్





మొక్కలు నాటుతున్న పాలకవర్గం చైర్మన్, కౌన్సిలర్లు (ఫైల్ ఫొటో), కాలనీలో నిర్వహించిన ర్యాలీలో చైర్మన్, కౌన్సిలర్లు (ఫైల్ ఫొటో)

మెదక్ మున్సిపాలిటీ: పచ్చటి తోరణానికి హరితమిత్ర అవార్డు సొంతమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరిత హారం కార్యక్రమంలో తమవంతుగా పూర్తిబాధ్యత నిర్వహించిన ఆ వార్డుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లభించింది.

మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో పచ్చటి వాతావరణానికి, అధికంగా మొక్కలు నాటే కాలనీలను గుర్తించి హరితమిత్రగా ప్రకటిస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. మూడేళ్లుగా మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు తారకరామనగర్ కాలనీలో ప్రభుత్వం నిర్ధేశించిన సంఖ్య కన్నా ఎక్కువగానే మొక్కలు నాటుతూ వచ్చారు. 2015 సంవత్సరంలో ఒకటో వార్డులో పదివేలకు పైగా మొక్కలను కౌన్సిలర్ అనిల్‌కుమార్ నాటించారు. తర్వాత సంవత్సరం 2016లో సైతం 14 వేల మొక్కలను నాటించి.. 6వేలకు పైగా మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈఏడు 14 వేలకు పైగా మొక్కలునాటించడంతో పాటు పదివేల మొక్కల్లో ఇప్పటికే ఐదు వేలకు పైగా మొక్కలను ఇంటింటికీ అందజేశారు. ఈ ఏడు తారక రామనగర్ కాలనీతోపాటు డిగ్రీ కళాశాల, వెలుగు పాఠశాల, కస్తూర్బా పాఠశాల, మైనార్టీ పాఠశాల, మహిళా డిగ్రీ కళాశాలతో పాటు ఆర్టీసీకాలనీ, విద్యుత్‌కాలనీలో విస్తృతంగా మొక్కలను నాటించారు. పట్టణానికి దూరంగా ఉన్న ఈ ఒకటో వార్డులో పచ్చటిఆహ్లాదకరమైన వాతావరణ నెలకొనడంతో పాటు.. రాష్ట్రప్రభుత్వం మూడేళ్లుగా చేపడుతున్న హరితహారంలో భాగంగా లక్ష్యాన్నిమించి మొక్కలు నాటుతూ వచ్చారు. కాలనీ స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువత విభాగాలు ఏకతాటిపై తెచ్చి కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్‌కుమార్ చేసిన కృషి ఫలించిందని చెప్పవచ్చు. మూడేళ్లుగా విజయవంతంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డును ఎంపిక చేసింది. అవార్డు రావడానికి సహకరించిన మున్సిపల్ పాలకవర్గం, కాలనీలోని అన్నిసంఘాల సభ్యులు, ప్రభుత్వ పాఠశాలల సిబ్బందికి కౌన్సిలర్ అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేట మండలపరిధిలోని కమలాపూర్‌లో సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కాగా పేటలోని బాయికాడి పద్మయ్య ఫంక్షన్‌హాల్‌లో ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు రమేష్‌గుప్త కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయిని సంగమేశ్వర్, సర్పంచ్ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీలు వేణుగోపాల్‌గౌడ్, సుభాష్‌గౌడ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విజయరామరాజు, నాయకులు రాగం సంగయ్య, బక్కారెడ్డి, సత్యం, సురేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

'కృష్ణాష్టమి వేడుకలకు యాదవులు తరలిరావాలి'

ములుగు: 14వ తేదీ సిద్దిపేట జిల్లా పుల్లూరులో నిర్వహించనున్న కృష్ణాష్టమి వేడుకలకు యాదవులందరూ తరలిరావాలని అఖిల భారత యాదవసంఘం జిల్లాఅధ్యక్షుడు బూరం గణేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రమైన ములుగులో శ్రీకృష్ణ జన్మాష్ట మి వేడుకల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లూరులో నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ములుగు మండలం నుంచి భారీ బైక్ ర్యాలీతో వెళ్లనున్నామని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షడు ఐలేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

టీఆర్ సెంటర్ ఎదుట కార్మికుల ధర్నా



సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

మెదక్ రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరుతూ శనివారం టీఆర్ కేంద్రం నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకురాలు బాలమణి మాట్లాడుతూ 30 ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్టు పద్దతిన విధులు నిర్వహిస్తున్న కొంతమందిని క్రమబద్ధీకరించిన ప్రభుత్వం టీఆర్ కేంద్రాల్లో పనిచేస్తున్నవారిని కూడా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

గజ్వేల్ అర్బన్: పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తాలో శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్స వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండా రవి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం 82 సంవత్సరాలుగా ఏఐఎస్ఎఫ్ నిర్విరామ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమం లో సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, డివిజన్ కన్వీనర్ రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరాం యాత్రను అడ్డుకోవడం సరికాదు

ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవి అన్నారు. కోదండరాం యాత్రను అడ్డుకోవడం, విద్యార్థి సంఘాలపై దాడిని ఖండిస్తూ శనివారం గజ్వేల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

ప్రజలందరికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

: మెదక్ మండల పరిషత్ అధ్యక్షురాలు లక్ష్మి

హవేళీఘణపూర్: ప్రజలందరికీ తాగు నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ మండల పరిషత్ అధ్యక్షురాలు లక్ష్మికి ష్టయ్య పేర్కొన్నారు. శనివారం మండలపరిధిలోని ఔరంగాబాద్ గ్రామంలో ఐజల్‌సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులు జీవించడానికి ఆహారంతో పాటు స్వచ్ఛమైన నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటామని, ఐజల్ సంస్థ గ్రామంలో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హరితహారంలో నాటుతున్న మొక్కలను ప్రజలందరూ సామాజిక బాధ్యతతో అవి పెరిగేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లలితవిశ్వం, గ్రామ సర్పంచ్ పద్మారాజు, మెదక్ రూరల్ ఎస్ఐ లింబాద్రి, వార్డు సభ్యులు పోచమ్మ, రవి, భూపతి, శివమల్లు, ఎంపీటీసీ సూర్యానాయక్, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణ, ఐజల్ సంస్థ ప్రతినిధులు శంకర్, వినోద్, ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మీకిష్టయ్య

పోలీసు అరెస్టులు అప్రజాస్వామికం

• జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు సడిమెల యాదగిరి

పాపన్నపేట: అమరవీరుల స్ఫూర్తియాత్రకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి పోలీసులచే అరెస్టులు చేయించడం సిగ్గుచేటని మెదక్‌జిల్లా జేఏసీ చైర్మన్ సడిమెల యాదగిరి, ఉమ్మడి జిల్లా చైర్మన్ అశోక్‌కుమార్ ఆరోపించారు. శనివారం అమరవీరుల స్ఫూర్తియాత్రలో పాల్గొనడానికి నిజామాబాద్ వెళ్తున్న తమను తూప్రాన్ టోల్‌గేట్‌వద్ద అరెస్టుచేసి పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై వారు మండిపడ్డారు. ప్రభుత్వ, పోలీసుల తీరుకు నిరసనగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతియుత దీక్షకు దిగారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తి యాత్రకు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ఎస్పీల నుంచి అనుమతిని తీసుకున్నట్లు వెల్లడించారు. శుక్రవారం స్ఫూర్తియాత్ర నిర్వహించడానికి కామారెడ్డి జిల్లాలోని బస్వాపూర్‌కు వెళ్లగా టీఆర్ఎస్ గుండాలు టీజేఏసీ నేతలపై దాడులు చేశారని ఆరోపించారు. రెండోరోజు నిజామాబాద్ వెళ్తున్న తమను అకారణంగా అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. దాడులకు దిగిన టీఆర్ఎస్ పార్టీ గుండాలను వదిలిపెట్టి శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్తున్న తమను ప్రభుత్వం కక్షసాదింపు దిశగానే అరెస్టు చేసిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, మెదక్ డివిజన్ల జేఏసీ చైర్మన్‌లు తుల్జారెడ్డి, పొన్న స్వామి, సర్పంచ్‌లఫోరం రాష్ట్ర అధ్యక్షులు అందోల్ కృష్ణ, వివిధ జిల్లాల జేఏసీ నాయకులు బద్రినాయక్, బాల్‌రాజ్‌గౌడ్, రాంరెడ్డి, శివమణి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, సునీల్‌శెట్టి, ఆవుల బలరాం, ప్రదీప్‌కుమార్, జితేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జేఏసీ నేతలతో మాట్లాడి అరెస్టుచేసిన వారందరినీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎస్ఐ సందీప్‌రెడ్డితో పాటు పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.



పాపన్నపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో అరెస్టుకు నిరసనగా శాంతియుత ధర్నా చేస్తున్న టీజేఏసీ నాయకులు



నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న గ్రామస్థులు

నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ

నిజాంపేట: నిజాంపేట మండలంలోని కల్వకుంట గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభాన్ని శనివారం వేద పండితులచే పునఃప్రతిష్ఠం చేయడం జరిగింది. మూడురోజుల నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవానికి హోమం, స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పంచాంగం వెంకటరమణ ఆచార్యులు, చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ భవానివెంకట్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, అందె కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న హరితహారం బిల్లులు చెల్లించాలి

• వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య

మెదక్: ఉపాధిహామీ హరితహారం కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనర్సయ్య, మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్మికసంఘం కార్యాలయంలో జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ హరితహారం బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ బిల్లులు చెల్లించకుండా కూలీలచే బలవంతంగా మొక్కలు నాటిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తోందన్నారు. డబుల్‌బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ, కౌలు రైతుల సమస్యలు, కూలీల కోసం పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20 జిల్లావ్యాప్తంగా మండల మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, రాజు, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కన్యకాపరమేశ్వరి ప్రతిష్ఠామహోత్సవాలు

రామాయంపేట: పట్టణంలో నూతనంగా నిర్మితమైన కన్యకాపరమేశ్వరి దేవాలయ ఉత్సవ వేడుకలు శనివారం నాటితో ముగిసాయి. మూడురోజుల పాటు అత్యంత వైభవోపేతంగా ఆలయ కమిటీ వేడుకలు నిర్వహించింది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రతినిత్యం భక్తుల సందర్శనతో దేవాలయం కిక్కిరిసికనిపించింది. స్థానిక ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠా మహోత్సవాలు కొనసాగాయి.

మార్గదర్శకాలపై దిశానిర్దేశం

మెదక్ అర్బన్: వ్యవసాయ విస్తీర్ణాధికారుల పదోన్నతులు, బదిలీలు నూతన ఏఓ ఆగా చేరిన ఏఈవోలకు మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో కేంద్ర వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సంఘం ఆధ్వర్యంలో మెదక్ జిల్లా వ్యవసాయ విస్తీర్ణాధికారులచే సమావేశం నిర్వహించి, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి శ్రీనివాస్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడాక్ కమిటీ సభ్యులు నరేందర్, ప్రేమ్‌రాజ్, అశోక్‌రెడ్డి, మాధవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌టీఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

గజ్వేల్ అర్బన్: జాతీయ ఉపాధ్యాయ సంఘం (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గజ్వేల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌టీఎఫ్ఐ అనుబంధ సంఘమైన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టీఎఫ్ఐ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనలో ఎస్‌టీఎఫ్ఐ కృషి గొప్పదని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు అనేక పోరాటాలను చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, సక్రియ, నర్సింహ్మ, లక్ష్మీపతి, రాంచంద్రం, వెంకటకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పానీయాలు పంపిణీ

మెదక్ అర్బన్: లయన్స్ క్లబ్ ఆఫ్ మెదక్ రాయల్స్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ రెసిడెన్షియల్ విద్యార్థినులకు పౌష్టికాహార పానీయాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేశ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితవైద్య సేవలను, మందులను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, పీఆర్‌వో రామకృష్ణ, శ్రీనివాస్‌ప్రసాద్, భూంరెడ్డి, కరాటే నగేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు పౌష్టికాహార పానీయాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఈత మొక్కల పెంపకం లాభదాయకం

• ఎక్సైజ్ ఎస్ఐ యాదగిరి

చిన్నశంకరంపేట: ఈత మొక్కల పెంపకం లాభదాయకమని ఎక్సైజ్ ఎస్ఐ యాదగిరి అన్నారు. శనివారం గవ్వలపల్లిలోని ఊర చెరువు పక్కకు ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత మొక్కల పెంపకం లాభదాయకంతో పాటు ప్రజలకు ఆరోగ్యవంతమైన కల్లును అందిస్తుందని తెలిపారు. మొక్కల పెంచే బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. గౌడ కులస్తులే కాకుండా రైతులు బీడు భూముల్లో సైతం ఈత మొక్కల పెంపకం చేపట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌సీ చైర్మన్ నరేందర్,టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు, గౌడ సంఘం అధ్యక్షులు యాదగిరిగౌడ్, బాలకిషన్ గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తపాస్‌పల్లి రిజర్వాయర్ పరిశీలన

కొండపాక: తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను శనివారం రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి, కొండపాక మండల ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ రిజర్వాయర్ నుంచి మండలంలోని పలు చెరువులకు నీళ్లు మళ్లించడానికి కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రిజర్వాయర్‌కు గోదావరి జలాలు వస్తుండడంతో చూడటానికి జనం వస్తున్నారు.

మెదక్ గీతా స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మెదక్ అర్బన్: శ్రీకృష్ణుని జన్మదినం పురస్కరించుకొని మెదక్ గీతాస్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు గోపికా.. కృష్ణుని వేషధారణతో ఆటా పాటతో అలరించారు. పాఠశాల ఆవరణలో చిన్నికృష్ణుడు ఉట్టి కొట్టడానికి పోటీ పడ్డారు. గోపికలు ఉట్టిని కిందకూ పైకి లాగుతూ కృష్ణుని ఆటకట్టించారు. అనంతరం కృష్ణాష్టమి విశిష్టతను పాఠశాల సెక్రటరీ రామాంజనేయులు, కరస్పాండెంట్ మాధవి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్, అకాడమిక్ ఇన్‌చార్జి సునీత, ఉపాధ్యాయులు రాంరెడ్డి, శిరిష తదితరులు పాల్గొన్నారు.



ఉట్టిని పగులకొడుతున్న చిన్నికృష్ణుడు

'ఏకీకృత సర్వీస్ రూల్ నిబంధనను రూపొందించాలి'



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి

మెదక్ అర్బన్: ఏకీకృత సర్వీస్‌రూల్స్ సాధించినప్పటికీ రాష్ట్రస్థాయిలో నిబంధనను రూపొందించడంలో జాప్యాన్ని నివారించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మెదక్‌లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చిన సందర్భంలో వెంటనే అడ్వకేట్ జనరల్ సహాయంతో స్టేను తొలగించాలన్నారు. దసరా సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లకాటి శ్రీరాములు, సంగారెడ్డి, సిద్దిపేట అధ్యక్షులు లచ్చిరెడ్డి, గౌరారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కుమారస్వామి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట హెచ్‌ఎంపై విచారణ

వెల్దుర్తి: మండలంలోని అచ్చంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్‌గౌడ్ విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నాడని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, డీఈవో ఆదేశాలతో శనివారం ఎంఈవో యాదగిరి హెచ్‌ఎంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. పిల్లలను, తల్లిదండ్రులను హెచ్‌ఎం పనితీరుపై విచారించారు.

చైనా వస్తువులను నిషేధించాలి

● గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్

నర్సాపూర్: చైనా వస్తువులను కొనడం మానుకోవాలని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ చైనా భారతదేశంలో పెద్దఎత్తున వ్యాపారం చేస్తుండడంతో ఆ దేశానికి మేలు జరుగుతుండగా, మన దేశానికి నష్టం వాటిల్లుతుందన్నారు. పైగా భారతదేశంపై శత్రుత్వంతో ఉన్న చైనా వస్తువులను నిషేధించి భారతదేశంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్లేశ్‌గౌడ్ తెలిపారు.

24గంటల కరెంటు వద్దు

● డెయిరీ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల కరెంటు సరఫరా చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని డెయిరీ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 24గంటల కరెంటు వల్ల నిరంతరం బోర్లు నడిచి భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయన్నారు. దీంతో మోటర్లు కూడా కాలిపోయి రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం 24గంటలకు బదులు 12 గంటలు నిరంతరం సరఫరా చేయాలని ఆయన కోరారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

చిలప్‌చెడ్: మండలంలోని ఫైజాబాద్ బస్టాండు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైజాబాద్ గ్రామ శివారులో పొదల మధ్యలో ప్రమాదకరంగా ఎటువంటి రక్షణ కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఉందని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు కూడా తక్కువగా ఉండటం వల్ల చిన్న పిల్లలు, పశువులకు కూడా వైర్లు తగిలే విధంగా ఉన్నాయి. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. కొత్తగా వేస్తున్న రోడ్డు నిర్మాణం పనులతో గుంతలు ఏర్పడటంతో నీరు కూడా నిలుస్తుండం వల్ల ప్రమాదం జరిగే అవకాశముందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

'డాన్‌బాస్కో'లో కృష్ణాష్టమి వేడుకుల



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

నర్సాపూర్: పట్టణంలోని డాన్‌బాస్కో పాఠశాలలో శనివారం విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషాధారణలో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్సు కవాతు



నర్సాపూర్‌లో కవాతును నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీసులు

నర్సాపూర్: వినాయక చవితి, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్సు ఆధ్వర్యంలో పట్టణంలో కవాతు నిర్వహించారు. ఎస్ఐ వెంకటరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు మేమున్నామన్న భరోసా ఇవ్వడానికే ఈ కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మొక్కలు నాటారు.. రక్షణ మరిచారు

● నాటిన మొక్కలు మేకల పాలు

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమం అబాసుపాలవుతోంది. లక్షల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామంలో భారీగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. అయితే వాటి రక్షణ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో పెట్టిన కొన్ని రోజులకే మొక్కలను మేకలు తినేస్తున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారడమే కాకుండా ప్రజాధనం వృథా అవుతుంది. ఇప్పటికైనా పెట్టిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేసి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద నాటిన మొక్కలను తింటున్న మేకలు

ఆలయ వార్షికోత్సవానికి హాజరైన జడ్పీ చైర్‌పర్సన్

శివ్వంపేట: మండలంలోని ఉసిరికపల్లిలో ఆంజనేయస్వామి ఆలయ మూడో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీధర్‌యాదవ్, ఎంపీపీ కల్లూరి కల్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీధర్‌యాదవ్‌ను ఎంపీపీ ఉపాధ్యక్షురాలు జ్యోతి ఘనంగా సన్మానించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీధర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ ఉపాధ్యక్షురాలు జ్యోతి

కిక్కిరిసిన ఆంజనేయస్వామి ఆలయం

శివ్వంపేట: మండలంలోని చిన్నగొట్టిముక్ల పంచాయతీ చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా భక్తులతో ఆలయ ఆవరణం కిక్కిరిసిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు నవగ్రహాలకు తైలాభిషేకం నిర్వహించారు. సత్యనారాయణస్వామి మండపంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. అంతకుముందు జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో శ్రీనివాస్, పూజారులు దేవదత్తుశర్మ, దేవీశ్రీప్రసాద్, ప్రభురాజశర్మ, ఆలయ అసిస్టెంట్లు శ్రీనివాస్‌చారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు

ముమ్మరంగా మరుగుదొడ్ల నిర్మాణం

చిలప్‌చెడ్: మండలంలోని అన్ని గ్రామాల్లో మూకుమ్మడిగా మరుగుదొడ్ల నిర్మాణం పనులు శనివారం ప్రారంభించినట్లు స్పెషల్ ఆఫీసర్ రత్నాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పకుండా నిర్మించాలన్న ఉద్దేశంతో వ్యయాన్ని భరిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. మండలంలో ఇప్పటి వరకు కేవలం 40శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, ఇంకా 60శాతం నిర్మించాల్సి ఉందన్నారు. ఇందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 20రోజుల్లోగా వందశాతం పనులు పూర్తయ్యేలా అధికార యంత్రాంగం, గ్రామస్థులందరు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.



చిట్కూల్ గ్రామంలో మరుగుదొడ్డి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న రత్నాకర్

గ్రామ పంచాయతీలో అంగన్‌వాడీ చిన్నారుల రక్షాబంధన్

నర్సాపూర్: పట్టణ పంచాయతీలో శనివారం అంగన్‌వాడీ చిన్నారుల ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సర్పంచ్ వెంకటరమణారావుతో పాటు వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వారం రోజులుగా స్తంభించిన బీఎస్‌ఎన్‌ఎల్ సేవలు

కౌడిపల్లి: మండల కేంద్రంలో వారం రోజుల పాటు బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచలిపోయాయి. మిషన్ భగీరథ పైపులైన్ పనులతో బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన కేబుల్ వైర్లు ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో సేవలు ఆగిపోయాయి. దీంతో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ సంస్థ ఉన్నతాధికారులకు ఈ విషయమై ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు వినియోగదారులు తెలిపారు. ఇప్పటికైనా బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సేవలను పునరుద్ధరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఆశ్రమంలో రెండో రోజు యాగం

కొల్చారం: మాధవానందస్వామి ఆశ్రమంలో శనివారం రెండో రోజు శతచండీయాగం ఘనంగా నిర్వహించారు. లక్షపుష్పార్చణతో పూజలు చేశారు. భారీగా భక్తులు తరలిరాగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోదండరామ్‌ను పరామర్శించిన ఆంజనేయులుగౌడ్ అరెస్టు



నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్: టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్‌ను తూప్రాన్‌లో అరెస్టు చేసి నర్సాపూర్ మీదుగా కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ అక్కడకు వెళ్లగా, పోలీసులు లోనికి వెళ్లనీయకుండా అరెస్టు చేసి నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో కేసు నమోదు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇంత నిరంకుశ పాలన ఎప్పుడూ లేదని, ప్రశ్నించే వారిని ప్రభుత్వం అణచివేయాలని చూడటం తగదన్నారు. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశం, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యంగౌడ్, రెడ్డిపల్లి సర్పంచ్ భరత్‌గౌడ్, వార్డు సభ్యులు రషీద్ తదితరులు పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు.

నర్సాపూర్ సమీపంలో చెక్‌పోస్టు

కోదండరామ్ నిజామాబాద్‌కు నర్సాపూర్ మీదుగా వెళ్లే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు హైదరాబాద్-మెదక్ ప్రధాన రోడ్డుపై మల్లన్న గుడి సమీపంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ చేపట్టారు. కొద్దిసేపటికే తూప్రాన్‌లో అరెస్టు చేసినట్లు తెలియడంతో చెక్‌పోస్టును తొలగించారు.



మల్లన్నగుడి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రామాయపల్లి పాఠశాల తరలింపు?

• గడ, ఆర్డీవో ఆదేశాలతో పాఠశాలను పరిశీలించిన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మనోహరాబాద్ (తూప్రాన్): రామాయపల్లిలో ప్రమాదకరంగా మారిన పాఠశాలను మరో భవనంలో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 11న ఆంధ్రజ్యోతిలో "వర్షమొస్తే పాఠశాల బంద్!" కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఆంధ్రజ్యోతి కథనం మేరకు గడ ప్రత్యేక అధికారి హన్మంతరావు, తూప్రాన్ ఆర్డీవో ఓజె మధు పాఠశాలను పరిశీలించాలని మనోహరాబాద్ తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈమేరకు శనివారం తహసీల్దార్ నజీబ్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్ టేక్మాల్ శ్రీనివాస్ రామాయపల్లి పాఠశాలను సందర్శించారు. సెలవుదినం కావడంతో తాళాలు తెప్పించి పాఠశాల గదులను పరిశీలన చేశారు. పాఠశాల గదుల్లో పెచ్చులూడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే మరో భవనంలోకి పాఠశాలను మార్చాలని నిర్ణయించారు. దీంతో రామాయపల్లిలో ఇటీవల నిర్మాణం చేసిన మహిళ భవనంలోకి పాఠశాలను మార్చేందుకు నిశ్చయించుకున్నారు. ఆ భవనంలో విద్యార్థులకు అవసరమైన బ్లాక్ బోర్డులు, బెంచిలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.



పాఠశాల పైకప్పును పరిశీలిస్తున్న తహసీల్దార్ నజీబ్



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

చేగుంట: మండలంలోని వడియారం గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన వివాహ వేడుకకు దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి హాజరయ్యారు. మండల కేంద్రమైన చేగుంటకు చెందిన ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తొడుపునూరి నాగరాజు ద్వితీయ కుమార్తె మంజుల వివాహం దుబ్బాక మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్‌తో వడియారం గ్రామంలోని మైనంపల్లి ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామలింగారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు సరస్వతీ క్షేత్ర నిర్మాత అష్టావధాని అష్టకాల నర్సింహారామశర్మ, ఫుడ్‌కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, రామాయంపేట మాజీ ఎమ్మెల్యే ఆర్‌ఎస్ వాసురెడ్డి, ఏ.విఠల్‌రెడ్డి, పీసీసీ మాజీ సభ్యుడు మహేందర్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తీగల భూమలింగంగౌడ్, మాజీ ఎంపీపీ వెంకట్‌గౌడ్‌తో పాటు వ్యాపారులు, రాజకీయ నాయకులు పెద్దసంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

అచ్చంపేట హెచ్‌ఎంపై విచారణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో యాదగిరి

వెల్దుర్తి: మండలంలోని అచ్చంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్‌గౌడ్ విద్యార్థులను కొడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, జిల్లా విద్యాధికారి ఆదేశాలతో శనివారం మండల విద్యాధికారి యాదగిరి హెచ్‌ఎంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. గ్రామంలో విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి పిల్లలను, తల్లిదండ్రులను హెచ్‌ఎం పనితీరుపై విచారించారు. అలాగే సర్పంచ్ నర్సింలు కూడా హెచ్‌ఎం తీరుపై విచారణ చేశారు. విచారణ చేపట్టిన అంశాలను డీఈవోకు పంపుతామని తెలిపారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



సిబ్బందికి దుస్తులను అందజేస్తున్న సర్పంచ్, కార్యదర్శి

మనోహరాబాద్ (తూప్రాన్): మనోహరాబాద్ పంచాయతీ సిబ్బందికి శనివారం కొత్త దుస్తులను పంపిణీ చేశారు. మనోహరాబాద్ పంచాయతీలో సఫాయి కార్మికులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం కొత్త దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ సర్పంచు సందా సంతోషసోములుయాదవ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఎంపీటీసీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గీతా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడికి పూజలు చేస్తున్న చిన్నారులు



కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

చేగుంట: మండల కేంద్రమైన చేగుంటలోని గీతా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఒకరోజు ముందే విద్యార్థులు నిర్వహించారు. గీతా పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు కృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలరించారు. అనంతరం విద్యార్థులు పోటీపడి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ హరికుమార్, కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ ఉష, వైస్ ప్రిన్సిపాల్ దీనతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో జేఏసీ నాయకుల అరెస్టు

చేగుంట: టీజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని తూప్రాన్ సమీపంలో పోలీసులు అడ్డుకొని కార్యకర్తలను అరెస్టు చేశారు. చేగుంట మండల టీజేఏసీ కన్వీనర్ కొండి స్వామితో పాటు మరో పది మంది నాయకులను డీసీఎంలో చేగుంట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టీజేఏసీ చైర్మన్ కోదండరాంను అరెస్టు చేసిన నిజామాబాద్ పోలీసులు కొడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు భారీ బందోబస్తు మధ్య తరలించారు.



డీసీఎంలో నినాదాలు చేస్తున్న నాయకులు

యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం: గాడిపల్లి భాస్కర్

గజ్వేల్ అర్బన్: యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో యూత్ ఫర్ నేషనరన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్సీ వైస్ చైర్‌పర్సన్ దుంబాల అరుణా భూపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, దేవేందర్, కాంగ్రెస్ నాయకులు చాడ రామరాజుపంతులు, సర్దార్‌ఖాన్, ఎక్బాల్, లక్ష్మణ్, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు భాస్కర్ రెడ్డి, హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న భాస్కర్

విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు

తూప్రాన్‌రూరల్: మండలంలో అల్లాపూర్‌లో శనివారం విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేసినట్టు కమిటీ మండలాధ్యక్షుడు కమ్మరి సత్యనారాయణ తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వడ్ల మచ్చెందర్‌చారి, ఉపాధ్యక్షుడిగా నారాయణ చారి,ప్రధానకార్యదర్శిగా వడ్ల ఆచారి, సహాయ కార్యదర్శిగా వడ్ల నరేశ్, కోశాధికారిగా వడ్ల సంతోష్, ప్రధాన సలహాదారులుగా శ్రీహరి, భూమలింగం, రాములు, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రుక్మాచారి,సత్యనారాయణ, భాస్కర్, ఆచారి, శేఖర్, భానుకుమార్, ఆంజనేయులు, రుక్మాచారి, భూమయ్య, సద్గుణాచారి, సత్యకృష్ణ, అజయ్‌కుమార్ తదితరులను ఎన్నుకున్నారు.

2019లో తెలంగాణలో బీజేపీ జెండాను ఎగురవేస్తాం



మాట్లాడుతున్న బాలేష్‌గౌడ్

గజ్వేల్ అర్బన్/రాయపోల్: 2019 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకుడు అంబటి బాలేష్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో రాయపోల్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వెంకట్‌గౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం బాలేష్‌గౌడ్ మాట్లాడుతూ 2019లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు కృష్ణ, రాజు తదితరులు ఉన్నారు.

ఇటిక్యాల అంగన్‌వాడీ కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు

జగదేవ్‌పూర్: మండలంలోని ఇటిక్యాల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు సర్పంచ్ బాలయ్య, ఎంపీటీసీ బింగి భాస్కర్‌కు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ దీపాంజలి తదితరులు పాల్గొన్నారు.



నాటుకోడి కేరాఫ్ తిరుపతి

వారాంతం రాగానే నాలుక ప్రత్యేక రుచిని కోరుకుంటుంది. మాంసాహార ప్రియులైతే కోడిరుచులను ఆస్వాదించేది ఎప్పుడెప్పుడా అని తహతహలాడుతారు. చాలామంది నాటుకోడికే జై కొడతారు. నాటుకోడి పులుసు రుచికి ఏ కోడి సాటిరాదని నాన్‌వెజిటేరియన్స్ అభిప్రాయం. రుచి ఒక్కటే కాదు.. ఆరోగ్యాన్ని, రోగ నిరోధకశక్తిని పెంపొందించే మేటి గుణాలు ఇందులో ఉన్నాయని తెల్సుకున్న మాంసాహార ప్రియులు నాటుకోడిపై దృష్టి సారిస్తున్నారు. మంచి నాటుకోడి కావాలంటే మనం రేగొండ వెళ్లాల్సిందే. అక్కడ ఒక రైతు నాటుకోళ్లను పెంచుతూ లాభాల బాటలో పయనిస్తున్నారు. మంచి కోళ్లను వినియోగదారులకు అందిస్తున్నారు.



రేగొండలో రేండ్ల తిరుపతి పౌల్ట్రీ ఫాంలో రాజశ్రీ కోళ్లు

- రాజశ్రీ కోళ్ల పెంపకం చేపడుతున్న రైతు
- అక్కన్నపేట మండలం రేగోండలో కోళ్ల ఫాం ఏర్పాటు
- రాజేంద్రనగర్‌లోని పశువిశ్వవిద్యాలయం నుంచి కోడి పిల్లలను తెచ్చి పెంపకం
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి
- ఆదర్శంగా నిలుస్తున్న రేండ్ల తిరుపతి

అక్కన్నపేట: మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న నాటుకోళ్లను పెంచితే అధిక లాభాలు సాధించొచ్చని భావించారు అక్కన్నపేట మండలం రేగొండ గ్రామానికి చెందిన రేండ్ల తిరుపతి. నాటుకోళ్ల పెంపకంలో అధిక లాభాలు గడిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రేండ్ల తిరుపతికి 8 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయంతో పాటు నాటుకోళ్లపై మక్కువతో నాటుకోళ్ల పౌల్ట్రీ ఫాం నిర్మించాడు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని పశువిశ్వవిద్యాలయం నుంచి రాజశ్రీ అనే కోళ్ల పిల్లలను రూ. 20 చొప్పున 500 కోడి పిల్లలను కొనుగోలు చేశాడు. వాటిని పౌల్ట్రీ ఫాంలో పెంచడం ప్రారంభించాడు. వాటి పెంపకం తీరు.. వచ్చే ఆదాయాన్ని ఆయన వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

'రాజేంద్రనగర్‌లోని పశువిశ్వవిద్యాలయం వారు నాటుకోడి పిల్లలకు దాణా ఇస్తారు. నాటుకోడి పిల్లలు దాణా తింటూ పౌల్ట్రీ ఫాం బయట తిరుగుతూ చిన్న చిన్న పురుగులు, లేత గడ్డి ఇతర ధాన్యాలను తింటుంటాయి. రాజశ్రీ అనే వెరైటీకి చెందిన నాటుకోళ్లకు రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుంది. వీటికి ఎలాంటి రోగాలు రావు. దీంతో మందులు అసలు ఉపయోగించాల్సిన అవసరం లేదు. నాటుకోళ్ల అమ్మకానికి వచ్చే సరికి 4నెలల సమయం పడుతుంది. ఒక్కో నాటు కోడి కిలోన్నర వరకు వస్తుంది. 5 నెలల వరకు ఉంచితే రెండు కిలోల వరకు పెరుగుతుంది. తరువాత నాటు కోళ్లను పెంచినా గాని రెండు కిలోల కంటే ఎక్కువ పెరగదు. కాబట్టి 4 నెలల వరకే నాటు కోళ్లను అమ్మకానికి పెట్టాలి. కిలో రూ. 200 నుంచి రూ. 250 వరకు నాటుకోళ్ల అమ్మకానికి పోతాయి. ఒక్కో కోడి పిల్లకు 4 నెలల సమయం వరకు రూ. 100 నుంచి రూ. 110 వరకు ఖర్చు వస్తుంది. ఉదయం ఫారం బయట తిరుగుతూ రాత్రి వేళల్లో ఫారంలోకి వస్తుండటంతో ఇబ్బందులు లేకుండా ఉన్నాయి. నాటుకోళ్లకు పండగలప్పుడు విపరీతమైన గిరాకీ ఉంటుంది. తెచ్చిన నాటుకోళ్లలో 40 శాతంపైన పుంజులు వస్తుండటంతో వాటిని విక్రయించగా మెత్తం ఖర్చులు పోను, ఒక్కోకోడి మీద రూ. 200 నుంచి రూ. 300 వరకు లాభం వస్తుంది. మిగతా ఆడకోళ్ల గుడ్లు పెట్టడంతో వాటిపైన లాభాలు వస్తాయి. ఒక్కో గుడ్డు రూ. 6 నుంచి రూ. 8 ధర పలుకుతుంది. ఈ గుడ్లకు కూడా రుచి ఉండటంతో విపరీతమైన గిరాకీ ఉంటుంది. ఈ గుడ్లను రాజశ్రీ నాటుకోళ్లకు వేస్తే పిల్లలు చేయవు గాని ఇళ్లల్లో పెంచుకునే నాటుకోళ్లకు వేస్తే పిల్లలు చేస్తాయి. 500 నాటుకోడి పిల్లలను తెచ్చి పెంపకం చేస్తే అన్ని ఖర్చులు పోను రూ. లక్ష నుంచి ఊ. లక్షా 50వేల వరకు ఆదాయం వస్తుంది. రెండు మార్లు 500 కోడి పిల్లల చొప్పున పెంపకం చేస్తే రెండు లక్షల వరకు ఆదాయం వచ్చింది. వ్యవసాయంతో పాటు నాటుకోళ్ల పెంపకంతో మంచి లాభాలు గడిస్తున్నా. 4 నెలలకు చొప్పున కోళ్ల బ్యాచ్‌లను మారుస్తు ఉంటాం. ఈ ప్రాంతంలో నాటు కోళ్లకు భలే గిరాకీ ఉంటుంది. దీంతో మంచి లాభాలు గడిస్తున్నా.' అని రైతు రేండ్ల తిరుపతి తెలిపారు.



రేండ్ల తిరుపతి,
రేగొండ గ్రామం,
అక్కన్నపేట మండలం







విత్తనాల మెత్తు గుల్లలు, అవార్డులతో అంజమ్మ



విత్తనాలు నిల్వ చేసేందుకు సిద్ధం చేస్తున్న పిస్తాపూర్ తుల్జమ్మ

రేపటి విత్తుల ఖజానా

వ్యవసాయంలో పాత పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులను సులభంగా సాధించొచ్చు. అప్పట్లో రైతులు విత్తనాల ఎంపిక విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకునేవారు. వాటిని ఈ తరం వారు పాటించే ఓపిక లేక రెడీమేడ్ విత్తనాలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇక వీటిని విత్తితే పొలంలో ఒక్కోసారి మొలకలు కూడా రావు. కానీ ఇప్పటికీ కొందరు మహిళా రైతులు సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తున్నారు. పంట రాగానే మళ్లీ సాగు కోసం విత్తనాలను భద్రపరుస్తున్నారు. వాటిని విత్తి.. సేంద్రియ విధానంలో పంటల సాగు చేస్తుండడంతో లాభాల బాటలో పయనిస్తున్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

- సంప్రదాయ విత్తనాలకు కేరాఫ్.. ఈ అమ్మలు
- సహజ పద్ధతులతో సంరక్షణ
- హైబ్రిడ్‌కు దూరం.. చీడపీడలకు చెక్
- జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న మహిళామణులు

జహీరాబాద్: ఎన్నో ఏళ్లుగా వివిధ రకాల పంట విత్తనాలను సంరక్షిస్తూ సంప్రదాయ పద్ధతిలో నిల్వ చేస్తున్న విధానం ఆధునిక టెక్నాలజీని సవాలు చేస్తుంది. మారుతున్న పరిస్థితులకనుగుణంగా వ్యవసాయంలో నూతన ఆధునిక పద్ధతులదే పైచేయి అయినా కొన్ని విషయాల్లో మాత్రం పాతపద్ధతులను అనుసరిస్తేనే మంచి ఫలితాలు వస్తాయి. ప్రస్తుతం చాలామంది రైతులు వివిధ రకాల పంటల సాగుకు విత్తన కంపెనీలు అందించే విత్తనాల వైపే మొగ్గుచూపుతున్నారు. విత్తనాలను నిల్వ ఉంచే పద్ధతులను పాటించే ఓపిక లేక నాసి రకం విత్తనాల బారినపడి నష్టపోతున్నారు. అధిక పెట్టుబడులు పెట్టి అప్పుల పాలవుతున్నారు. జహీరాబాద్ డివిజన్ ప్రాంతంలో వర్షాధారంగా వివిధ రకాల సంప్రదాయ పంటలు పండడానికి అనుకూలంగా ఉన్న భూములే ఎక్కువగా ఉన్నాయి. వెనకటి రోజుల్లో రైతులు ఖరీఫ్, రబీ పంటలుగా రెండు సీజన్ల వారిగా వివిధ రకాల పంటలను సాగు చేసేవారు. ఖరీఫ్‌లో దాదాపుగా 30 నుంచి 40రకాల పంటలను పండిచేవారు. రబీలో అదేస్థాయిలో వివిధ రకాల పంటలను సాగు చేసేవారు. ఆ పంటల ద్వారానే విత్తనాలను సేకరించి సంప్రదాయ పద్ధతిలో నిల్వ ఉంచడంతో ఆ విత్తనాలకు ఎలాంటి చీడపీడలు ఆశించేవి కావు. అప్పట్లో ప్రతి ఇంటా పంటలు చేతికి రాగానే అందులోని బలమైన గింజలను సేకరించిన తర్వాత బాగా ఆరబెట్టి పేడతో అలికిన గంపలలో బుడిద, వేపాకు వేసి విత్తనపు గింజలను ఆ గంపల్లో ఉంచి మట్టి, పేడతో మూసి భద్రపర్చేవారు. ఖరీఫ్ సీజన్ రాగానే ఖరీఫ్ పంట విత్తనాలను, రబీ సీజన్ రాగానే రబీ పంట విత్తనాల గంపలను తెరిచేవారు. పంటలకు ఎలాంటి రసాయన ఎరువులుగాని, క్రిమిసంహార మందులనుగాని వాడేవారు కాదు. ఇప్పటికీ జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో కొందరు మహిళా రైతులు విత్తనాలను నిల్వ చేస్తూ సంరక్షిస్తూ వస్తున్నారు. ఈ విధానాన్ని ఆచరిస్తుండడంతో వారికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. విత్తనాలను ఎలా భద్రపరుస్తున్నారో వారి మాటల్లోనే..

విత్తన సంరక్షణే గాలిమోటారు ఎక్కించింది



మా పెద్దల కాలం నుంచి అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలనే మేము కూడా ఆచరిస్తూ వస్తున్నాం. నాకున్న భూమిలో ఇద్దరు కొడుకులకు మూడు ఎకరాల చొప్పున పంచి ఇచ్చాను. మిగతా మూడు ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నాను. ప్రస్తుతం మా ఇంటిలో సుమారు 50రకాల విత్తనాలను సంరక్షిస్తున్నాను. పేడతో అలికిన గంపలో ఎండించిన (ఎండలో బాగా ఆరబెట్టిన) విత్తనాలకు బూడిద కలిపి వేపాకులు పైన వేసి మట్టితో గంపను (ప్యాక్) మూసివేస్తాం. గంప పై భాగంలో పేడ, మట్టితో నీళ్లు పోసి అలుకుతాం. ఒకొక్క పంటకు సంబంధించి నాలుగైదు విత్తన రకాలు ఉంటాయి. ఖరీఫ్‌లో వేసే జొన్న పంటలో తోకజొన్న, బుడ్డజొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న అనే రకాలు ఉంటాయి. పెసరలో కిడికి, గంగ, తీగ పెసర తదితరాలు ఉంటాయి. ఖరీఫ్‌లో ఇచ్చే విత్తనాలకు బదులుగా ఒకటికి రెండింతలు (నాగు పద్ధతిలో) విత్తనాలను పంటలు పండించిన తరువాత తిరిగి ఇస్తారు. రబీలో ఒకటికి ఒకటిన్నర (దీడి పద్ధతిలో) విత్తనాలు ఇస్తారు. ఈ విత్తనాల సంరక్షణే నన్ను మూడు సార్లు గాలిమోటారు (విమానం)ను ఎక్కించింది. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. బీహార్, ఉత్తరప్రదేశ్, న్యూఢిల్లీ తదితర ప్రాంతాలకు గాలిమోటారులో వెళ్లాను. ప్రభుత్వపరంగా ఎన్నో అవార్డులు లభించాయి. ముఖ్యనేతలు, అధికారులను కలిశాను.

-నడిమిదొడ్డి అంజమ్మ, గంగ్వార్

పెద్దల సంప్రదాయాన్ని పాటిస్తున్నా



నేను మా అత్తమామలు వ్యవసాయంలో పాటించిన విధానాలనే ఇ ప్పటికే అనురిస్తున్నా. బహుళజాతి కంపెనీ (హైబ్రిడ్) విత్తనాలు మాకు తెలియవు. సంప్రదాయ విత్తనాలు ఆశించిన దిగుబడులను అందిస్తున్నాయి. ఖరీఫ్, రబీలకు సంబంధించి ఎర్ర, తెల్ల కొర్రలు, చిన్న, పెద్ద మినుములు, తెల్ల, ఎర్ర కందులు, నల్ల, తెల్ల అనుములు, ఎర్ర, తెల్ల పుండ్లు (గోంగూర విత్తనాలు), తైదలు, తెల్ల, నల్ల ఉల్వాలు, నువ్వులు, సజ్జలు, గడ్డినువ్వులు, సామలు, అరకలు తదితర 60రకాల విత్తనాలు నిల్వ చేస్తున్నా. ఒక్కొక్క రకం విత్తనం సుమారు 25 నుంచి 40కిలోల వరకు నిల్వ చేస్తున్నాను. అవసరమున్న రైతులకు కూడా ఆయా రకాల విత్తనాలు అందిస్తున్నా. నాకున్న కొద్ది పాటి పొలంలో ఎక్కువగా మిశ్రమంగా చిరుధాన్యాల పంటలను పండిస్తున్నాం. వర్షాధారంగా పండించే ఈ పంటలు తమను ఆదుకుంటున్నాయి.

-లక్ష్మమ్మ, హుమ్నాపూర్

వరుసకు ఒక్కొక్క రకం విత్తనం సాగు



నాకున్న మూడెకరాల పొలంలో వరుసల (సాళ్లు) వారీగా విత్తనాలు వేస్తున్నాం. ఒక్కొక్క వరుసలో ఒక్కో రకం విత్తనం వేస్తాం. జొన్న సాలు పక్కకు కంది, పెసర, మినుము విత్తనాలు వేస్తాం. అన్ని రకాల పంటలు మా పొలంలో పండే విధంగా చూస్తాం. ఖరీఫ్, రబీ సీజన్లు కలిపి 40రకాల సంప్రదాయ విత్తనాలే సాగు చేస్తున్నాం. సాగు చేసిన పంటలకు క్రిమిసంహారక, రసాయన ఎరువులను వాడకుండా సేంద్రియ ఎరువులు, స్థానిక వనరులతో తయారు చేసిన కషాయాలను వాడుతున్నాం. తక్కువ పెట్టుబడితో వివిధ రకాల పంటలను పండిస్తు అధిక దిగుబడులు సాధిస్తున్నాం. నా కుమారులకు కూడా ఇవే పంటలు సాగు చేయాలని సూచిస్తున్నాం.

-చంద్రమ్మ, బిడకన్నె

విత్తనాలే మూలం



పొలంలో సాగు చేసిన పంటలు బలంగా ఎదగాలంటే మంచి విత్తనాలు అవసరం. విత్తనాలను తగు పద్ధతిలో నిల్వ ఉంచితే పురుగులు ఆశించకుండా ఉంటాయి. విత్తనాలను సేకరించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తాను. జొన్న, కొర్ర, శనగ, కంది తదితర పంటల చేతికి వచ్చిన సమయంలో బలమైన గింజలను ఏరి నిల్వ చేస్తా. బలమైన గింజల విత్తనాలే బలమైన మొక్కలుగా పుట్టి పంట పుష్టిగా ఎదిగి అధిక దిగుబడులను ఇస్తుంది. నాకున్న మూడెకరాల పొలంలో కంది, పెసర, మినుము, అనుము, తైద, ఉల్వ పంటలను వేశాను. వచ్చే రబీ సీజన్ కోసం విత్తనాలు సిద్ధంగా ఉంచాను. రబీలో శనగ, సాయిజొన్న(మంచిజొన్న), తెల్ల కుసుమ, అవిశలు సాగు చేస్తాను.

-రంగమ్మ, ఖాసీంపూర్

పంటలు బాగా పండుతాయి



మంచి విత్తనాలు పొలంలో సాగు చేసుకుంటే పంటలు బాగా పండుతాయి. మేము పండించే పంటల నుంచే విత్తనాలను సేకరించి నిల్వ చేస్తాం. విత్తనాలను నిల్వ చేసే ముందు మూడు రోజులు బాగా ఎండబెడుతాం. పేడతో అలికిన గంపలు, గుమ్ములలో బూడిద కలిపిన విత్తనాలను వేసి పదరుపదరుగా వేపాకులు వేసి మెత్తు వేస్తాం. ఖరీఫ్, రబీ సీజన్లలో ఆ విత్తనాలతో పంటలను సాగు చేసుకుంటాం. విత్తనాలను వేరే రైతులకు ఇచ్చినప్పుడు వారు శనగలు మినహా అన్ని రకాల విత్తనాలు ఒకటికి రెండింతలు తిరిగి ఇస్తారు. శనగలు మాత్రం ఒకటికి ఒకటిన్నర ఎత్తు తిరిగి ఇస్తారు. నాకున్న 8ఎకరాలలో చిరుధాన్యాల పంటలైన పెసర, మినుము, జొన్న, కొర్ర, గడ్డి నువ్వులు సాగు చేశాను.

-తుల్జమ్మ, పస్తాపూర్

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయు ధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పౌడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పౌడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పౌడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఒఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్‌ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
C.I $= 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$
$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$
S.I $= \frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.
$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168}\times 20 \times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality
$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10):

6. (1) No. of male who likes Physics
$= 1800 \times \frac{17}{100}\times\frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%

7. (2) Required total
$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$
$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7
= 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P $= 50000 \times \frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47,500 \times \frac{85}{100} = ₹40,375$
and additional discount for cash payment
$= 40,375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.


జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................


జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?


బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : విలోమం **జంతర్‌మంతర్ :** 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. WOOL 2. YAER 3. CUTE

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

- SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
- **రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- **సంపూర్ణ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీదేవి** - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- **నాగేంద్ర** ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- **రాజ్యలక్ష్మి** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- **రంగ** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- **శారద** - కాప్రా 11.00,2.00,6.00,9.00
- **శ్రీరామ** - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
- **సంతోష్** - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
- **స్వప్న** ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

- **సత్యం** ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
- **వైజయంతి** - నాచారం 11.00,2.00,6.00,9.00
- **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
- **సాయిరంగ** - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- **విమల్** - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
- **కళ్యాణి** - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- **శ్రీదేవి** - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
- **సెన్సేషన్** ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
- **యాదగిరి** - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
- **శివరంజని** డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
- **ముకుంద్** - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

- ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
- ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
- ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30
- ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00,12.00,5.00,5.15,7.45,10.30,10.45
- PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
- PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
- PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
- PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
- INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
- INOX M.P. Mall 10.00,1.00,4.05,7.10,10.15
- BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
- Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
- Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
- Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
- TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
- Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
- MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
- ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- - వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
- SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40
SB CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

గ్రంథాలయ ఆధునికీకరణకు కృషి

- నూతన భవన నిర్మాణానికి 11 గుంటల స్థలం సేకరణ
- తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వ లక్ష్మారెడ్డి



రంగనాథం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌రూరల్: పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా స్థాయి గ్రంథాలయంగా ఆధునీకరణ చేయాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్‌ను కోరినట్లు తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎస్‌ఆర్. రంగనాథం జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలని కొనియాడారు. హుస్నాబాద్ గ్రంథాలయాన్ని ఆధునికరణ చేయాలని రాష్ట్ర గంథాలయ సంస్థల చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా

- పాఠశాలల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
- ఉట్టి కొడుతూ.. అలరించిన చిన్నారులు
- రేపు మెదక్‌లో శిశుమందిర్ విద్యార్థుల శోభాయాత్ర


నృత్యం చేస్తున్న గోపికలు

మెదక్: సత్‌శీలత, సత్‌ప్రవర్తన, ధర్మపరిరక్షణ, నైతిక విలువలు పెంపొందించడానికి మానవాళికి మార్గదర్శకుడిగా నిలిచిన శ్రీకృష్ణ పరమాత్మ జన్మదినోత్సవ వేడుకలను వైభవోపేతంగా జరపాలని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ప్రధానాచార్యులు పిలుపునిచ్చారు. సోమవారం మెదక్ పట్టణంలో ఉదయం 10 గంటల నుంచి సరస్వతి శిశుమందిర్ విద్యార్థులచే జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారి బాలబాలికలు కృష్ణ, గోపికల వేషధారణలతో మనోరంజకమైన ప్రదర్శనలతో పట్టణవీధుల్లో శోభాయాత్ర నిర్వహించనున్నారు. మెదక్ పట్టణాన్ని గోకుల బృందావనంలా తలపించే విధంగా పట్టణ కూడళ్లవద్ద ఉట్లను ఏర్పాటు చేస్తున్నారు. శోభాయాత్ర స్వాగతం పలకడానికి వివిధ వ్యాపార వాణిజ్య వర్గాలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నాయి. వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం 5:30కు సుప్రభాత సేవ, 6 గంటలకు క్షీరాభిషేకం, సాయంత్రం 5కు విష్ణు, లలితా సహస్రనామ పారాయణం, రాత్రి 8 గంటలకు డోలారోహణం, తీర్థప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది.

మెదక్ రూరల్: చిన్నికృష్ణయ్యలు గోపికలతో సందడి చేశారు. కృష్ణాష్టమికి రెండు రోజుల ముందే మంబోజిపల్లి గీతాస్కూల్‌లో ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గోపికల వేషధారణలో చిన్నారుల నృత్యాలు.. కృష్ణుడి వేషధారణల్లోని చిన్నారులు ఉట్టి కొడుతూ వేడుకలను కళ్లకు కట్టేలా నిర్వహించారు. శనివారం మంబోజిపల్లి గీతాహైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ముందే నిర్వహించారు. సోమవారం సెలవుదినం కావడంతో ఆ పాఠశాలలో ఉత్సవాలు విద్యార్థులతో నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడి వేషాధారణలో రాగా విద్యార్థినులు గోపికల వేషధారణల్లో అందంగా అలంకరించుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు. చిన్నారులు నృత్యాలు చేస్తుంటే కన్నయ్య ఉట్టికొట్టే సన్నివేశాలు కన్నుల విందుగా సాగింది. పాఠశాల కరస్పాండెంట్ మాధవి కృష్ణాష్టమి ప్రత్యేకతను వివరించారు. ఆవులను కాస్తూ కృష్ణుడు చేసిన లీలలు ఎంతో మధురంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిఇంటా కన్నయ్యలు సందడి చేసే విధంగా ఆయన చరిత్ర ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామాంజనేయులు,అకాడమిక్ ప్రిన్సిపల్ సుగుణాకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


ఉట్టి కొడుతున్న చిన్నారులు

జిల్లాకు ఏడు 'హరితమిత్ర' అవార్డులు

- తూప్రాన్‌కు మూడు అవార్డులు
- జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం సంతోషం
- కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్ రూరల్, తూప్రాన్: జిల్లాకు చెందిన ఏడుగురికి హరితమిత్ర-2017 అవార్డులు వరించాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిన ఈ అవార్డుల్లో జిల్లా నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. వీరికి ఈ నెల 15న ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు అవార్డులు ప్రదానం చేయనున్నారు. అవార్డులను అందజేయనున్నట్లు కలెక్టర్ భారతిహోళికేరి ఒక ప్రకటనలో తెలిపారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన సంస్థలు, అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం హరిత మిత్ర అవార్డులకు ఎంపిక చేసింది. జిల్లాకు చెందిన ఏడుగురిని ఎంపిక చేసి వారికి స్వాతంత్ర్యదినోత్సవం రోజున హైదరాబాద్‌లో జరిగే పరేడ్‌లో సీఎం చేతుల మీదుగా అవార్డును అందు కోనున్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన హరిత మిత్రలో ఏడుగురు ఎంపిక కావడంతో కలెక్టర్ భారతిహోళికేరి సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 50 మందికి ప్రకటించిన అవార్డుల్లో మెదక్ జిల్లాకు 7 అవార్డులు లభించగా, తూప్రాన్, మనోహరాబాద్ మండలాలకు చెందిన ముగ్గురికి హరితమిత్ర అవార్డులు దక్కాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. రజత్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి అల్లిరాములు ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సాయంత్రం స్కూల్ నుంచి రాగానే పంచాయతీ ఆవరణలో నాటిన మొక్కలకు నీరు పెట్టి రక్షించాడు. సాధారణ వ్యక్తి వృక్ష ప్రేమికుడిగా చెట్ల పెంపకం చేపట్టడంతో అల్లిరాములుకు ప్రభుత్వం హరిత మిత్ర అవార్డును జిల్లా స్థాయిలో ప్రకటించింది. తూప్రాన్ ఫారెస్టు రెంజ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కె. చంద్రశేఖర్‌కు పారెస్టు ఆఫీసర్ల స్థాయిలో అవార్డును ప్రకటించారు. రోడ్డుకు ఇరువైపుల 25కిలోమీటర్ల మేర ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టడం, 422 హెక్టార్లలలో ఏఎన్‌ఆర్ చేయడం, మెదక్ రైల్వేలైన్ ఏర్పాటులో తొలగించిన 400 మొక్కల్లో నాటి రక్షించడంతో హరితమిత్ర అవార్డును చంద్రశేఖర్‌కు ప్రకటించారు. పారిశ్రామికవాడల్లో మొక్కలు నాటినందుకు కాళ్లకల్ ఇండస్ట్రీయల్‌పార్కులో సోనాలి కాస్టింగ్ కంపెనీకి హరితమిత్ర అవార్డును ప్రకటించారు.

హరితమిత్రకు ఎంపికైన జిల్లాకు చెందిన అధికారులు, సంస్థలు

జనరల్ కేటగిరీ	అల్లిరాములు	కూచారం(తూప్రాన్)
అటవీశాఖ	చంద్రశేఖర్	ఎఫ్‌ఆర్‌వో- తూప్రాన్‌రేంజ్)
ప్రభుత్వ సంస్థలు	బాలికల యూపీఎస్	పెద్దశంకరంపేట
ప్రభుత్వేతర సంస్థలు	మార్కెట్ కమిటీ	రామాయంపేట
కార్పొరేట్ సంస్థ	సోనాలిక కాస్టింగ్‌ప్రైవేట్ లి.	కాళ్లకల్
అర్బన్‌లోకల్‌బాడి	వార్డు నెంబర్ 1	మెదక్ మున్సిపాలిటీ
గ్రామ పంచాయతి	బుజ్రాన్‌పల్లి	పెద్దశంకరంపేట



హరితమిత్ర అవార్డును పొందిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, అల్లిరాములు

జిల్లాలో ప్రభుత్వ ఇనిస్టిట్యూట్‌లో పెద్దశంకరంపేట సీపీఎస్ స్కూల్, నాన్‌గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్‌లో రామాయంపేట ఏఎంసీ, లోకల్ బాడీలలో మెదక్ ఒకటవాడు, రూరల్ పాలకవర్గంలో పెద్దశంకరంపేట మండలం భుజరంపేట పంచాయతీలకు హరితమిత్ర అవార్డులు లభించాయి. ఈ హరితమిత్ర అవార్డు కిందరూ. లక్ష నగదును అందజేయనున్నారు.

ముందే కాసిన మామిడి



ఉగాది పర్వదినాన కాసే మామిడి కాయలు వినాయక చవితి కోసమే కాశాయేమో.. అవును.. అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లోని ఓ మామిడి చెట్టుకు కాసిన కాయలు అందరినీ నోరూరిస్తున్నాయి. పలు సమస్యల పరిష్కారం కోసమో... వివిధ కేసుల విషయంలోనో ఇక్కడి కొచ్చే జనం వీటిని చూస్తూ సమస్యలను ఇట్టే మరిచి పోతున్నారన్న చర్చ వినిపిస్తున్నది. మామిడి కాయలను చూస్తూ ఎస్‌ఐ ఎంతో సంతోష పడ్డాడు. ఏదేమైనా వర్షాకాంలో మామిడి కాయలు కాయటం విచిత్రమే.

- అల్లాదుర్గం

శ్రీనివాసుడి కల్యాణం చూద్దాం రండి

- గడిపెద్దాపూర్ శ్రీ వేంకటేశ్వర ఆలయంలో కనుల పండువగా కల్యాణ మహోత్సవం
- తరలివచ్చిన భక్త జనం



అల్లాదుర్గం : అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం కల్యాణమహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానికులు ఉత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఆలయానికి రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణతో ఏర్పాట్లను చేశారు. ఉదయం నుంచే ఈ కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు తరలివచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అభిషేకం, కల్యాణ మహోత్సవం, పల్లకి సేవ నిర్వహించిన నిర్వాహకులు మహా అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గంగా జోగినాథ్, సుధాకర్ గుప్త,రమేష్ గుప్త, గ్రామ సర్పంచ్ సురేఖ కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ డి.కిష్టయ్య, ఆయా పార్టీల నాయకులు దుర్గారెడ్డి, సత్యనారాయణగౌడ్, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


వేంకటేశ్వర ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం


ఆలయంలో వేంకటేశ్వర కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు హాజరైన భక్తులు